# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*






పాఠకులకు క్రిస్మస్ శుభాకాంక్షలు.

యువజన కార్యక్రమ విశేషాలు
పేజీ 6.
TELUGU YOUTH ASSCN DETAILS P.6


శీతాకాలం - సంధ్యారాగం
కార్యక్రమ వివరాలు
5వ పేజీలో


[redacted]


Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

ADDRESS CORRECTION REQUESTED

DECEMBER 1988

# We May Not Be Legendary Yet . . . But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone
will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

---

**ENTERPRISES**

& Choose Your

## WORLD CLASS APPLIANCE BUYING

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

---

Specializing in transfer of residence.

మీ అభిరుచికి సరిపడే ఎలక్ట్రానిక్స్ వస్తువులకై
సరసమైన సంతృప్తికరమైన ధరలకై
శ్రీ నరసయ్య (బాబు) ను సంప్రదించండి.

## ఛీ,ఛీ.... ఏం మగాళ్ళు!

డ్రైవర్‌ని వెళ్ళిపొమ్మని చెప్పి స్టేషన్ లోపలికి నడిచాను. హాండ్ బేగ్ లో టికెట్ మరోసారి చూసుకుని ట్రైన్ టైము చూశాను అరగంట పైగా-లేటు. విసుక్కుంటూ కాలక్షేపం కోసం ఏదైనా మాగజైన్స్ కొందామని బుక్‌షాప్‌కు వెళ్ళాను. వీక్లీ ఒకటి. ఒక బిస్కట్ పేకెట్ తీసుకుని బాస్కెట్‌లో వడేశాను.

స్టేషన్ అంతా గందరగోళంగా వుంది. అదృష్టవశాత్తు స్టేషన్ చివరగా వున్న బెంచి ఖాళీగా వుంది. పోయి కూర్చుని మాగజైన్ తిరగేస్తున్నాను.

ఒక అయిదు నిమిషాలకు ఒక పెద్ద మనిషి వచ్చి బెంచి ఆ చివరగా కూర్చున్నాడు. "ఇంకెక్కడా ఖాళీ లేనట్లు ఇక్కడే కూర్చోవాలా?" అని మనసులో తిట్టుకుని- ఈ చివరకు సర్దుకుని. మళ్ళీ మ్యాగజైన్‌లో మునిగిపోయాను.

పేజీ త్రిప్పి చూస్తూ. సర్దుకుని కూర్చుని అతనివైపు చూశాను. ఏదో ఆలోచనలో ఉన్నట్లున్నాడు. బెంచీ మీద వున్న బిస్కట్ పేకెట్ ఓపెన్ చేసి. ఒక బిస్కట్ తీసుకొని ప్రక్కన పెట్టాను. ఇంకొక బిస్కట్ తీసుకుంటూ యాధాలాపంగా అతనివైపు చూసేసరికి. అతను కూడా బిస్కట్ తింటున్నాడు. అనుమానం వచ్చి మాగజైన్ లోంచి ఓరగా చూస్తున్నాను. అతను మరొక బిస్కట్ తీసుకున్నాడు.

"ఛీ! ఛీ! ఈ మగాళ్ళ బుద్ధులన్నీ యింతే!" అని మనసులో తిట్టుకుంటూ మరొక బిస్కట్ తీసుకున్నాను ఇంకా ఒక బిస్కట్ మాత్రమే వుంది. ఏమి చేస్తాడో అని- మాగజైన్ చూస్తున్నట్లు నటిస్తూ ఊపిరి బిగపట్టి చూస్తున్నాను. సగం ముక్క విరిచి తీసుకొని మిగతా సగం ముక్క వున్న పాకెట్‌ను కొద్దిగా నా ముందుకు తోశాడు.

ఇంతలో ట్రైన్ వచ్చి ఆగింది. ఛీ! ఛీ! అని తిట్టుకుంటూ వడివడిగా అడుగులేశాను. నా కంపార్ట్‌మెంట్ వెదికి సీటు చూసుకుని స్థిమితపడేసరికి ట్రైన్ బయిలుదేరింది.

మాగజైన్ బాస్కెట్‌లో వడేద్దామని తెరిచేసరికి అందులో బిస్కట్ పేకెట్ వుంది.

అప్పుడనిపించింది "ఛీ! నాకిదేం బుద్ధి" అని.

(ఒక ఇంగ్లీష్ జోక్ ఆధారంగా)

—స్వామి

---

"సుబ్బారావుగారూ. మెదడు పనిచేయకుండా మనిషి ఎన్నాళ్ళు బతకొచ్చు?"

"ఏమోనండీ! అయినా ఇప్పుడు నీ వయస్సెంతో తెలిస్తే కొంచెం ఆలోచించి చెప్పవచ్చు.

—చింతక్రింద ప్రసాదరావు, నిడుబ్రోలు









– హాస్యప్రియ మిత్రులకు కృతజ్ఞతలు –

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాంస్కృతిక పత్రిక

సంపుటి: 5 డిసెంబరు 1988 సంచిక: 12

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
**(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)**
1650 Ohio Avenue, North Brunswick, NJ 08902
తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991



Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



**We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.**


## నా మాట:

నవంబరు నెలలో రెండు మంచి కార్యక్రమాలు జరిగాయి. మొదటిది దీపావళి కార్యక్రమం. ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ప్రశాంతంగా జరిగింది. దానికి కమిటీ ఎంతో కష్టపడింది. ఆ పైన నవంబరు 20న రామలక్ష్మి, పుతలీబాయిల ప్రసంగాలు. ఎంతో బాగున్నాయి. గత 40 వత్సరాలుగా తెలుగు మహిళోద్యమంలో ఆరితేరినవారు వీరు. వారి ప్రసంగాలు 7,8,9 పేజీలలో ఉన్నాయి. ఎప్పుడో మనకు లభించే ఈ అవకాశానికి ఎక్కువమంది సభ్యులు రాకపోవడం శోచనీయం. ఇటువంటి ప్రసంగాలు వినటంవల్ల ఎన్నో లాభాలున్నాయి. అందులో మానసిక ప్రశాంతి ఒకటి. మనకున్న సమస్యలకు జవాబులు చెప్పగలవారు వీరు. ఈ ప్రసంగములు చదివిన వెనుక ఎవరికైనా ప్రశ్నలుంటే పంపండి. ఉత్తరాలైనా సరే. తప్పక ప్రచురిస్తాము. ప్రశ్న జవాబు శీర్షిక మళ్ళీ ప్రవేశపెట్టబోతున్నాము.

డిసెంబరు 11న మళ్ళీ న్యూయార్క్ లో 2వ చక్కని నాటక ప్రదర్శనం జరపబోతున్నారు. అందరూ రాగలరని విశ్వసిస్తున్నాము.

మన ధార్మికమైన సభ్యులు, రచయితలు డా. వెంకట్ కనుమల్ల ఆధ్వర్యంలో రంగనాథ సేవసమితి అనే భజన సంఘం ఏర్పడి సుమారు 15 నెలలవుతున్నది. ఈ సమితికి ఈ మధ్య Tax Exempt Status కూడా వచ్చింది. మహాలక్ష్మి, ఆండాళ్, రంగనాథ, శ్రీదేవి, భూదేవి చక్కనైన పంచలోహాల విగ్రహాలను ప్రాణప్రతిష్ఠ చేశారు. నెలలో రెండు శనివారాలు ఎవరి యింట్లోనైనా ఈ పూజలు చేయుచున్నారు. వలయువారు వెంకట్, (914) 354-1687 ను సంప్రదించండి - ఇంతే.

— కె.ర —

విషయ సూచిక:


1. చీ. చీ. ఏం మగాళ్ళు... కథ.. స్వామి ... 3
2. మా మాట ... 4
3. శీతాకాలం - సంధ్యారాగం కార్యక్రమం ... 5
4. NEWS FOR YOUTH ... 6
5. HALLOWEEN.. POEM.. LAKSHMI VADLAMUDI ... 6
6. GITA DISCOURSES INFO ... 6
7. కె. రామలక్ష్మి, N. పుతలీబాయి ప్రసంగాలు ... 7,8,9
8. 20 QUESTIONS ... KU RAO ... 10
9. చిల్లర.. కథ .. కె. రాజయ్య ... 12
10. కంప్లయింట్.. కథ.. రామదాసు అమరనాథ్ ... 13
11. HINDU RELIGION .. VENKAT KANUMALLA ... 15
12. కాలక్షేపం.. కథ... కె. సరోజ ... 16,17
13. MATRIMONIAL ... 18,19
14. రాజాలక్ష్మి అవార్డుల ప్రదానం ... 19
15. పెళ్ళి... కథ... పరేశ్ ఎన్. దోషి ... 21
16. మారుమూల దేవుడి గుడిలో రాముడి పెళ్ళి.. గేయం.. ఇందిర ... 22,23
17. గళ్ళనుడి కట్టు II.. బంగారు సరోజినీదేవి ... 24
18. TAXES .. DAMA VENKAIAH ... 25
19. దీపావళి కార్యక్రమ సమీక్ష.. ఈశ్వర వేణుగోపాల్ ... 27
20. ఆ బక్కెట్ చెప్పకు.. కథ... [illegible] ... 28,29
21. దేవుడు కాదులయా.. కథ.. బొడపాటి రమేష్ ... 28,33
22. రంగుల వలలు.. గేయం.. కళాశాస్త్రి ... 29
23. మనసు - మమత.. గేయం.. స్వప్న ... 29
24. ఉప్పు... కథ... కె. వెంకటేశ్ మాలి ... 30
25. ఇంగ్లీషు ఉత్తరాలు ... ముద్దర్శి హేన ... 31
26. ఇంగ్లీషు బ్లెయిడు నావ.. ముద్దర్శి హేన ... 32,33
27. Application Form ... 34
28. ANSWERS TO 20 QUESTIONS ... 35
29. ANSWER TO QUESTION OF THE MONTH ... 35
30. QUESTION OF THE MONTH ... 35


30


*EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.*

*Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.*

*PLEASE PATRONIZE OUR ADVERTISERS.....*

**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

TELUGU FINE ARTS SOCIETY, INC.

# తెలుగు కళా సమితి

సంతోషంగా, సవినయంగా, సగర్వంగా, సమర్పిస్తున్నా

## శీతాకాలం - సంధ్యారాగం

సాంస్కృతిక కార్యక్రమం

కార్యక్రమ వివరాలు:

*తేదీ: డిసెంబర్ 11, 1988 - ఆదివారం.
*సమయం: మధ్యాహ్నం 12 గం॥ నుండి.
*వేదిక: జూనియర్ హైస్కూల్ - 157 [న్యూయార్క్] 102వ వీధి - 64వ ఎవెన్యూ దగ్గరలో.

ROUTE DIRECTIONS: LONG ISLAND EXPRESSWAY - EXIT "108TH STREET [BOTH FROM EAST & WEST] ON 108 ST GO SOUTH 5 SHORT BLOCKS - MAKE A RIGHT TURN AT "63RD DRIVE" - GO FOR TWO BLOCKS TO "102ND STREET" - PARK ON THE STREET. [PLENTY OF STREET PARKING AVAILABLE AND ITS A DECENT LOCALITY]

ప్రవేశం :* ఉచితం.*

అందరిని ఆనందింపచేసే ఈ కార్యక్రమంలో మీ బంధుమిత్రులతో సహా పాల్గొని, జయప్రదం చేయమని విజ్ఞప్తి.

**స్థానిక సభ్యుల ప్రత్యేక సమయంలో - గానం, సంగీత కార్యక్రమంలో పాల్గొనాలనే అభిలాష కలవారు: శ్రీ చవికొండ: 201-937-6991 శ్రీ సలాది 718-458-6290 లను సంప్రదించండి

మొట్టమొదటిగా 12-30 నుండి 2-30 వరకు] పసందైన మధ్యాహ్నపు విందు భోజనం.

2-30 గం॥ నుండి
* శ్రీ ఉంబడి ప్రభాకర్ - వేణుగానం, ఎలెక్ట్ ఆర్గన్ సంగీతం
* శ్రీ తిరుపతి సత్యప్రకాష్ - సితార్ వాద్యం.
* శ్రీ యమ్. నాగేశ్వరరావ్ & పార్టీ - హాస్య సంభాషణ
* స్థానిక సభ్యుల సమయం** లలిత సంగీత, గాన కార్యక్రమం

సాయం సంధ్య ప్రత్యేక ఆకర్షణ] నవ్వించి, కవ్వించి, అందరిని ఆహ్లాదపరిచే హాస్యనాటిక.

### "వరుడు కావాలి"

రచన శ్రీ తారక రామారావ్; దర్శకత్వం: శ్రీ కవిదిండి సన్యాసిరాజు

నటవర్గం: శ్రీయుతులు సన్యాసిరాజు కవిదిండి, దండు విజయ్, వేగేశిన రామకృష్ణంరాజు, అమ్మనమంచి మహేష్ రమే ఏ మంచి.

కార్యక్రమ నిర్వహణ: శ్రీ మహేష్ సలాది

తదితర వివరాలకై: శ్రీ చవికొండ రామకృష్ణ: 201-937-6991; శ్రీ మహేష్ సలాది: 718-458-6290, శ్రీమతి వేమూరి మాధవి: 201-251-4983; శ్రీమతి బుర్రి విజయలక్ష్మి 718-445-6078 శ్రీ యమ్.డి. యస్ రావ్: 201-627-8245 లను సంప్రదించండి

తేనియలూరే తీపిపంచే తెలుగులో మాటాడుకో - తెలుగుజాతి సమైక్యతా గీతిని పదేపదే నువ్వు పాడుకో.


PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991

Member of NJ & NY Bar



Sari Emporium

A UNIQUE SARI AND FABRIC STORE
Serving Central New Jersey
WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.

## NEWS FOR THE YOUTH

The Telugu Youth Association has been started and some projects are already being pursued. First, we would like to elaborate on the purpose of our group. We wish to form an organization solely for the youth. Our aims are to participate in three basic activities. They are recreational, cultural and community-based activities. All Telugu youth from the ages 13 and up are invited to join. We will gladly listen to suggestions from adults and youth alike. Anyone interested in participating or having suggestions, please contact Sapan Polepalle at (201) 264-7422.

==========

Announcement: As discussed in the July issue of Telugu Jyothi, the Telugu Youth Association is currently organizing an essay contest. It will be open to all INDIAN high school students. Teh essay contest will concentrate solely on a current topic affecting Indians either in the u.S. or in India. Possible topics include, India and the Nuclear Arms Non-Proliferation treaty, racism and the Dotbusters issue, and progress in eradication of the caste system. It is extremely important that youth raised in America become aware of problems faced by Indians in America and India. An essay contest of such nature will be one of the ways to help avoid such a problem. The contest will be held in early 1989 and it will be advertised in newspapers such as India Abroad. Cash prizes will be given.

And this is where we must ask for everyone's generous support. The essay contest cannot be started without some sponsorship. Expenses will be kept at a minimum, yet, are unavoidable. We must raise money to defray advertising costs, cash prizes, and other start-up expenses. A person may contribute as much as he/she wishes to. In addition, a business may sponsor first, second or third prizes. They are $200, $100 and $75, respectively. All contributors above $50 will be given a free advertisement in our souvenir. We are sure you would like to see the next generation preserve the heritage you have proudly brought form your motherland, INDIA. We would like to count on you and thank you for your support. **For sponsorship and suggestions, please call Sapan Polepalle at (201) 264-7422.**

==========

**THE TYA EVENT: The Telkugu Youth Association will be holding its first event on Sunday, January 14, 1989. This is during the Martin Luther King long week end. The association plans to go ice skating at Waldman Rink in Central Park. We will mee at the entrance at 12 P.M. and continue until 4.30 P.M. Prior parental permission is required. An admission fee is charged at the rink. College students will be on hand for supervision. For further information about transportation and other details, please contact Sapan Polepalle at (201) 264-7422.**

==========

### HALLOWEEN

Do you want to know which scares me most?
Cemeteries at midnight
Cemeteries are creepy, dreary and cold
Filled with bodies of young and old
I know they are all dead
But.... eep! I just want to be safe in my bed!
They just give me such fright!
And keep me up all the night!
The next day at the school
I try to remain cool
And put the dream out of the mind
But embedded in my mind it's hardto leave
behind.

Lakshmi R. Vadlamudi (11yrs.)
W.Bloomfield, Michigan.

శ్రీరంగనాథ శఠగోప యతీంద్ర దృష్టం
లక్ష్మీనృసింహ శఠజిత్ కరుణైక పాత్రం
శ్రీరంగవీర రఘురాట్ శఠగోప హృదయమ్
వేదాంత దేశిక యతీంద్రమ్ అహం ప్రపద్యే.

@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@

GITA DISCOURSES BY PANDIT VENKAT KANUMALLA.

A series of **TEN** lectures will be delivered on the following SUNDAYS, 2 - 5 P.M. All are cordiately invited to attend. For particulars: please call: (914) 624-8393, (914) 947-5758 or (914) 354-1687.

| | |
|---|---|
| 12/4/88 | Uma & V. SubbaRao's residence (201) 337-6283 |
| 12/18/88 | Lakshmi & P.S. Rao's residence (914) 624-8393 |
| 01/08/89 | Lakshmi & K. Bapineedu's residence (201) 337-2078 |
| 01/22/89 | Rani & V. Ranga Rao's residence (914) 634-0620 |
| 02/05/89 | Kalpana & V.R. Alluri's residence (201) 592-0526 |
| 02/19/89 | Subhashini & B.S. Reddy's residence (914) 357-5724 |
| 03/05/89 | Prasuna & Janardhanareddy's residence (201) 947-5758 |
| 03/19/89 | Aruna & T. Bharati's residence (914) 623-0345 |
| 04/02/89 | Simantini & Seetharamaiah's resi. (201) 445-8254 |
| 04/09/89 | Radhika & Ramulu Nagubandi's resi. (914) 634-4004 |

**Please inform the hosts about your participation a week in advance.**

@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@

# కె.రామలక్ష్మి, నందివాడ పుతలీ బాయి గార్ల నవంబరు 20,1988 ప్రసంగ విశేషాలు

నవంబరు 20, 1988 మన సంఘాధ్వర్యంలో మౌంటెన్ లేక్స్ లైబ్రరీలో జరిగిన సభలో మొదట **రామకృష్ణ చలికొండ గారు** తెలుగుకళాసమితి ఏర్పడి 4 సంవత్సరాలయినా, దీపావళి, ఉగాది పండుగలతోబాటూ, అత్యుత్తమంగా ప్రతినెలా తెలుగు జ్యోతి ప్రచురణ, ఉత్తమ వ్యక్తులకు సన్మానాలు, రాజాలక్ష్మి ఫౌండేషన్, వంశీ ఆర్ట్స్ వంటి సంస్థలతో సంబంధ బాంధవ్యాలు మొదలైనవెన్నో చేస్తున్నామన్నారు. ఈరోజున రామలక్ష్మి, పుతలీబాయి గార్లు మన మధ్యకు రావడం అదృష్టమన్నారు. **భావరాజు పరబ్రహ్మమూర్తి గారు** సభాంశాన్ని ప్రవేశపెట్టారు. ఇక్కడి జీవితం ఒడిదుడుకులు, చిక్కులతో నిండి ఉన్నాయి. మన స్త్రీలు ఆఫీసులలో అమెరికన్ పద్ధతులను, ఇండ్లలో సంప్రదాయ పద్ధతిలోనూ వుంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో మన పిల్లలకు మన సంప్రదాయాలను ఎంతవరకు బోధించాలి... "**సాంప్రదాయం - మిత్రత్వమా? శత్రుత్వమా?**" అనే అంశం మీద వక్తలు, ఆహ్వానితులు మాట్లాడమని కోరారు. **ఇందిర కొల్లి గారు** రామలక్ష్మిని పరిచయం చేస్తూ "పురాతన కాలం నుండి మనం పురుషుల విషయాలే వింటున్నాం. ఆడ రచయిత్రులగురించి ఎక్కడో గార్గి, మైత్రేయి, మొల్ల తప్పితే ఎవ్వరి గురించి వినడం లేదు. 20వ శతాబ్దపు రచయిత్రిగా రామలక్ష్మిగారు ఆంధ్రపత్రికలోని ప్రశ్నావళి శీర్షిక ద్వారా అందరికీ తెలుసు. ఆవిడ ఆడది, గోరింటాకు, అభిమానవతి వంటి నవలలు (ఆడది జీవనజ్యోతిగాను మరియు గోరింటాకు చలనచిత్రములుగా వచ్చినవి) వ్రాశారు. యువ రచయిత్రులను ప్రోత్సహిస్తున్నారు. ఖాసా సుబ్బారావు, గోరాశాస్త్రి వంటి వారి వద్ద జర్నలిస్టుగా పనిచేశారు" అని చెప్పారు.

**రామలక్ష్మి గారు** మాట్లాడుతూ "ప్రవాసాంధ్రులు, విదేశాంధ్రులు మన తెలుగుతనాన్ని పరిరక్షించుకొనుటకు అడపా దడపా యిలాంటి సభలు జరపడం మీ అభిమానానికి నిదర్శనం— ఈ రోజుల్లో మద్రాసువంటి మహానగరములో సారస్వత సభ జరుగుతూందంటే పట్టుమని పదిమంది కూడా రారు. అలాంటప్పుడు గంట, రెండు గంటలు డ్రైవింగ్‌లో వెచ్చించి రాగలిగారంటే ఇది మీ అభిరుచికి చిహ్నం — 5 రోజులపాటు నిర్విరామంగా పనిచేసి, రెండురోజులలో అన్నిపనులు చేసుకోవాలి. ఈ పరిస్థితులలో సాంప్రదాయం — అంటే మనం గతంలోనూ, వర్తమానంలోనూ, భవిష్యత్తులోనూ నివసిస్తున్న విధానానికి రూపాంతరము - ఎంతవరకు పాటించగలం అనేది మంచి ప్రశ్న — సాంప్రదాయం చెరువులాగా కట్టుబడి ఉండకూడదు. అది ఒక సజీవనది = నది ఎలా అయితే ఏదారికైనా మారుతూ వుంటుందో సాంప్రదాయం కూడా కాలానుసారంగా మారాలి. మారకుండా వుంటే అది ఛాందసమవుతుంది. కట్టుబాట్లను పోషించి పురోగమనానికి ఆటంకమవుతుంది." ——

"తెలుగు వారి సాంస్కృతిక చరిత్రను చూస్తే సాంప్రదాయం మనుష్యుల జీవన విధానం, విలువలను బట్టి ఒక పద్ధతిగా రూపొందింది. మనుష్యులకూ, సంఘానికి ఒక సంధిగా ఏర్పడింది. అంతేగాని సాంప్రదాయం మనుష్యులను భయపెట్టకూడదు. అయితే సంఘం యీ సాంప్రదాయాలను ఒక్క స్త్రీకే అంటగట్టింది. ముత్తైదువ లక్షణాలు గలదే స్త్రీ అన్నారు. పారాణి పెట్టుకోని స్త్రీ ఆడది కాదు అనడం తప్పు. స్త్రీ సాంప్రదాయపరంగా వుంటే ఆ సమాజం, సంఘం బాగుంటుందన్నారు. మరి మగవారు పిలకలు పెట్టుకుని, పంచెలు కట్టుకుని [illegible]శాస్త్రాలు చదవడం లేదే! ఆఫీసులలో పనిచేయడం లేదే!! కాబట్టి సాంప్రదాయాలనే పేరుతో అభిప్రాయాలనూ, అభిరుచులనూ కట్టివేయకూడదు. పురోగతికి అడ్డువచ్చే సాంప్రదాయాలను, విలువలను మార్చుకోవడంలో తప్పు లేదు. — అణిగి మణిగి వున్నప్పుడే పతివ్రత అనే అభిప్రాయాలను వెల్లడించి, ప్రశ్నిస్తే గయ్యాళి అని స్త్రీననడం తప్పు. వాళ్ళు కూడా చదువుకుంటున్నారు. ఉద్యోగాలు చేస్తున్నారు. సంసారాలను చేసుకొంటున్నారు. కాలానుగుణంగా సాంప్రదాయాలలో వచ్చే మార్పును స్త్రీ చూడగలుగుతోంది. పురుషులు చూడలేకపోతున్నారు. సాంప్రదాయం అన్నది ఒక్క స్త్రీకే వర్తించకుండా, పురుషునికి కూడా వర్తించాలి. ఆచరించలేకపోతే దాన్ని వదిలేయడంలో తప్పు లేదు — ఆఫీసు నుండి వచ్చిన స్త్రీకి నేరుగా వంటింట్లోకి వెళ్ళమని తనవెవరూ చెప్పక్కర్లేదు. ఇది తన బాధ్యత అని తాను గుర్తించింది. ఇందుకు పురుషుని దోహదం కూడా ఎంతో ముఖ్యం. ——

"దాంపత్యంలో ఏకత్వం ఉండాలి. ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూస్తూంటే ప్రేమ ఉద్భవించదు. భార్యాభర్తలిద్దరూ కలిసి ఒకే దృక్పథంలో చూడగలిగితేనే ప్రేమ అవుతుంది. — దినదినమూ జరిగే అనుభవాలు, విశేషాలను ఒకరికొకరు చెప్పుకోవాలి. — కొందరన్నట్లు భార్యతో మాట్లాడ్డానికేముంటుందంటే అనేది మొండి వాదన. ఒకరి అభిప్రాయాలను, అనుభవాలను తెలుసుకోవడం వల్ల అన్యోన్యత ఏర్పడుతుంది. భావాలను వ్యక్తం చేయడం వల్ల ఒక్క శారీరక బంధమే గాక మానసిక బంధం కూడా ఏర్పడి ఆ సంసారం సుఖమయమవుతుంది. ఈ విషయాలలో పురుషుని సహకారం ముఖ్యం — తాము కష్టపడ్డట్టే ఆడది కూడా కష్టపడుతున్నదనీ, తనామెకు చేదోడుగా ఉండాలనుకోవాలి. — తమకొక్కరికే నిర్ణీతమైన సాంప్రదాయ పరిధి నుండి బయటకు రావాలని స్త్రీ ప్రయత్నిస్తోంది. ఈ పరిధిలో చిన్న కంత చూపించమంటున్నది. సమకాలీన జీవనానికి కావలసిన క్రొత్త విధానాలు కావాలంటోంది. తమ ఉన్నతికి, అభివృద్ధికి అడ్డుపడే ఛాందసమైన సాంప్రదాయాలను ఛేదించడానికి ప్రయత్నిస్తోంది. ఈ విషయాలను అర్థం చేసుకోవడానికి అందరూ ప్రయత్నించాలి. లేకుంటే ఈ సమాజ ఒత్తిళ్ళ వల్ల మానసిక దౌర్బల్యాం ఏర్పడి మానసిక రుగ్మతలు సంభవించి కుటుంబ విచ్ఛిత్తికి దారితీస్తాయి. ——

"ఇక్కడ చూస్తుంటే ద్వంద్వ వ్యక్తిత్వం, భేషజం ఎక్కువ పాళ్ళల్లో వున్నాయనిపిస్తోంది. ఇతరులను ఒక రకంగా చూస్తూ, తమ యింట్లో మరో విధంగా చూడడం తప్పు. పాత సాంప్రదాయం ప్రకారం మగవాడి అడుగుల్లో అడుగు వేసి వెనుక నడవకుండా ఇద్దరూ కలిసి ప్రక్క ప్రక్కన నడుస్తూ ఒకరినొకరు అర్థం చేసుకోవాలి.

పురోగమనానికి అడ్డు వస్తే సాంప్రదాయాలను విసర్జించడంలో తప్పు లేదు.

——— "సాంప్రదాయాలు సరళా స్త్రీపురుషులిద్దరికీ సరిసమానంగా వర్తిస్తాయి. ఒక్క స్త్రీకే పరిమితం కాకూడదు. స్త్రీ అని వ్యవహరించినప్పుడు పురుషుడూ అందులో వున్నాడు. అలాగే పురుషుడూ అన్నప్పుడు స్త్రీ కూడా అందులో వుంది. ముందు తరాలకి సంప్రదాయ వితరణ దేశకాలానుగుణంగా మార్పు చెందాలి" అని అన్నారు. తరువాత **కిడాంబి రఘునాథ్ గారు** "గత 40 సంవత్సరాలుగా ఆంధ్రదేశంలో సాంఘిక సేవ చేస్తూ, మహిళా కళాశాలల ప్రిన్సిపాల్ గానూ, వివిధ విశ్వవిద్యాలయములలో ఆచార్యుల గానూ వుంటూ వచ్చిన నందివాడ పుతలీబాయి గారిని పరిచయం చేశారు.

**పుతలీబాయి గారు** మాట్లాడుతూ "మగవాడు స్త్రీకి భర్తగానే గాక స్నేహితుడిగా, సోదరుడిగా, తండ్రిగా అనేక కోణాలలో సహాయంగా ఉండాలి. సామరస్యం ఉన్నచోట ఎప్పుడూ స్త్రీదే పై చేయిగా వుంటుంది. ఎందుకంటే ఆడదానిలో నిస్వార్థత ఎక్కువ....... "హిందూ మతానికి ఒక ప్రవక్త లేడు. దేశకాలాలను బట్టి ఒక పద్ధతిగా ఏర్పడింది. అందుకు కొన్ని ధర్మాలు సృష్టించబడ్డాయి. హిందూమతం "ఆర్థిక-సాంఘిక పరమైన మతం". ఇందులో పాపం-పుణ్యాం, మంచి-చెడ్డా అనే విచక్షణా జ్ఞానాన్ని ఏర్పరచుకోవాలి.

— "అన్ని మతాలలోనూ ఒక విధమైన సాంఘిక పద్ధతులు, సనాతన ధర్మాలు వున్నాయి — మానవులు కడుపులో చల్లగా ఉన్నప్పుడు నాగరికులు. ఆకలిమయినప్పుడు పశువుల లాగా వర్తించకుండా కొన్ని స్థిర విలువలను గుర్తించాలి. అయితే ఈ పోటీ ప్రపంచంలో ఉద్వేగం వల్ల వీటిని మరచిపోతున్నాం. చదువు, సంస్కారం తెలిసిన మనం ఈ సాంప్రదాయాలలోనూ, సనాతన ధర్మాలలోనూ గల విలువలను విచక్షణతో పరిశీలించి తమ సుఖజీవనానికి ఎంతవరకు పాటించాలో నిష్పత్తి వేసుకుని అనుసరించాలి." ——

— "ఇదేగాక మనిషి ఎదగాలి. ఈ విదేశాల్లో వున్నవారికి డబ్బుంది. అంతస్తూ వుంది. శక్తిమంతులు, విజయవంతులూనూ. అయితే వీరు మానసికంగా ఎదగలేదు. తమ చుట్టూ ఒక కోటగోడ కట్టుకొని, కేవలం ద్రవ్యసంపాదనే లక్ష్యంగా కొట్టుమిట్టాడుతున్నారు. —— "తమ పిల్లల పెంపకంలో ఎంతమాత్రం సంప్రదాయ విలువలను పాటించాలి అనేది ఒక ప్రశ్న. వారి భవిష్యత్తుకు, అభివృద్ధికి దోహదం చేస్తున్నామనుకొంటున్నారు గానీ, చేయడం లేదు. ఇక్కడ మన దేశంలో లాగా పిల్లలను పెంచాలంటే లాభం లేదు. కానీ మనం నేర్చుకున్న విలువలను, ఇక్కడి వాటిలోని మంచిని కలిపి వాళ్ళకు చెప్పాలి. ఇక్కడ అందరికీ స్వాతంత్ర్యము ఎక్కువ. "LEAVE ME ALONE" అనేది మూడేళ్ళ పిల్లల దగ్గర్నుంచీ వింటున్నాం. ఒంటిగా వదుల్తే వారికి మంచి చెడ్డ ఎలా తెలుస్తాయి? — తల్లిదండ్రులు కొప్పడుతారనే భయంతో కొన్ని పనులు ఇష్టం వున్నా మానేశేవాళ్ళం. వీటిని తల్లిదండ్రులు గుర్తించి వీలున్నప్పుడు, అవకాశమున్నప్పుడు ఆ కోర్కెలను తీరుస్తూండే వారు. అందుకని తల్లిదండ్రులంటే ఒక విధమైన గౌరవం ఏర్పడేది. ఈ భావాలను పిల్లలలో రేకెత్తించడానికి తగు ప్రయత్నాలు చేయాలి. అయితే ఇక్కడి పరిస్థితులను బట్టి, వారికి కష్టనష్టాలను రెంటినీ చెప్పాలి. ఏది మంచిదో అనే విచక్షణా జ్ఞానాన్ని పెంపొందించాలి — మన దేశం, మన విధానాలలో మంచిని చెప్పాలి. అంతేగానీ మన దేశమంటే "DIRTY" అని, మనవాళ్లు చెడ్డవనీ, అక్కడంతా చెడే అని చెప్పకూడదు. ఆ దేశాన్ని ఎప్పుడూ చూడలేదు కాబట్టి మనలో మనం మాట్లాడుకుంటున్నప్పుడు వారు విని వారిలో ఒక అభిప్రాయం ఏర్పడుతుంది. అక్కడంతా చెడ్డే అయితే మీరెక్కడనుండి వచ్చారూ చెడు వినడం సులభం. అందులోని మంచిని మనమెందుకు చెప్పకూడదూ? అందరి తల్లిదండ్రులూ ఆమెంతో కష్టపడి ఇక్కడకు సుఖపడాలని తమవారిని పంపించారు. తాము అనుసరించిన సాంప్రదాయాలు, పద్ధతుల వల్ల తమ పిల్లలు సుఖపడుతున్నారని గర్వంగా చెప్పుకొంటున్నారు. ఆనందపడుతున్నారు.... మరి మీలో ఎంతమంది ఆ విధంగా చెప్పుకోగలుగుతున్నారు? అని ప్రశ్న వేసుకుంటే మన సాంప్రదాయాల అవసరం ఎంతవరకని మీకే అర్థం అవుతుంది.

— "మనలో వున్న కొన్ని సాంఘిక దురాచారాలు - కట్నాలు వగైరాలు - మన పిల్లలకెందుకు తెలియనీయాలి? అమ్మాయి పుట్టిందంటే ఎందుకు కించపరచుకోవాలి? అబ్బాయి వుంటే అమెరికాలో పది పై వోర్లులు తీసుకున్నా పరవాలేదు, అమ్మాయిలను ఇక్కడ పెంచడం కష్టం అని ఎందుకనుకోవాలి? ఆడదీ, మగాడూ ఇద్దరూ సమానమే. అని మనం అభ్యసించి మన పిల్లలకు చూపించాలి. ఇంట్లో ఈ తేడాలను గురించి తరచూ మాట్లాడుకుంటూ వుంటే పిల్లలు అవును కాబోలు అనుకుంటారు.

— "ఇతర దేశాల వారు మన కుటుంబ విలువలు, కుటుంబ

(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

పద్ధతులు బాగున్నాయని పొగడుతూంటారు. ఆ మంచివాటిని అనుసరించడంలో తప్పు లేదు.
-"సామాన్య భారతీయులకన్నా మీరెంతో విద్యావంతులు, శక్తిమంతులు, శ్రీమంతులు - అయితే మీకు సుఖం తక్కువ. మానసిక ప్రశాంతి తక్కువ. అందుకే మానసిక వ్యాధులు ఎక్కువ. తెచ్చిపెట్టుకున్న భేషజాలు ఎక్కువ. ఎవరికి వారే యమునా తీరే నన్నట్లు ఉండకూడదు. ఒకే కుటుంబంలాగా మెలగాలి. ఎలా వుండాలి అనే ప్రశ్నకు మన సాంప్రదాయాలలోనూ, అలవాట్లలోనూ, నడవడికలోనూ, సనాతన ధర్మాలలోనూ ఎన్నో ఉదాహరణలు, దారులు కనిపిస్తున్నాయి. అందులోని మంచిని గ్రహించాలి. పిల్లలకు ఓ SENSE OF DIRECTION, SENSE OF DISCRETION చూపించాలి." అని అన్నారు. ఆతరువాత **బులుసు లక్ష్మిగారు** మాట్లాడుతూ సాంప్రదాయాలలో వున్న స్థిరవిలువలను, ధర్మాలను గుర్తించాలి. ఒకరు మాట్లాడుతున్నప్పుడు వేరొకరు వినాలి. మానసికంగానూ, శారీరకంగానూ స్త్రీ పురుషులిద్దరూ దగ్గరకు రావాలి. స్నేహం పెంపొందించుకోవాలి. ఇక్కడ కొందరు మారుతున్నారు. ఫలితాలు కనిపిస్తున్నాయి. అయితే కొన్నిచోట్ల యీ దేశానికి వచ్చిన వెంటనే అన్నీ రెండు నెలల్లోనే సాధించాలి అనుకున్నప్పుడు కొన్ని ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. పరిస్థితుల అవగాహన ముఖ్యం. గమ్యం ఒకటి గుర్తుంచుకోవాలి. చేయవలసిన, సాధించవలసిన పనులను ఒక పట్టిక గా వ్రాసుకుని నిర్ణీత సమయాలలో పూర్తి చేయగలగాలి. మంచి సాంప్రదాయాలను పాటించడంలో తప్పు లేదు." అన్నారు. తరువాత ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరిగింది. తెలుగు కళాసమితి తరఫున **వేమూరి మాధవిగారు** జ్ఞాపికలందజేశారు. **భావరాజుగారు** వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు కారకులయిన వారిని, మారిస్ టౌన్ తెలుగు పాఠశాల వారిని, మాంటెవిక్ పబ్లిక్ లైబ్రరీ వారిని అభినందించారు. **(ఈ ప్రసంగ విశేషాలను VIDEO లో చూసి వ్రాయడం జరిగింది. ఒక్కొక్కప్పుడు కొన్ని ఎక్కువ పదాలు దొరలి వుండవచ్చు. పొరపాట్లు వుంటే క్షమార్హులే** ——— (కిడాంబి రఘునాథ్)

సవరణ: పోయిన నవంబరు సంచికలో 10వ పేజీలో రెండవ కాలంలో కొన్ని పొరపాట్లు దొర్లాయి. మొదటి వాక్యంలో DEMAND అని చదువుకోవాలి. 7వ లైనులో "సాధిస్తూ తరువాత "చాలా Perrish గా ప్రవర్తిస్తారనీ, కానీ అది చదువుకొని స్త్రీలలోనే ఎక్కువ కనపడుతున్న దన్నారు" అని చదువుకోవాలి. పొరపాట్లకు క్షమించండి ——— తె.క. సంపాదకులు.

Apartment Available.

One Bedroom Apartment with Balcony is available From February 1, 1989 at Margate, off Route 1 in Edison, NJ. Walk to Menlopark Mall, NY Bus and Train. Rent at $655/Month including utilities. Please call: Madhukar at (201) 287-3163





# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE AND PENSION

SERVICES

140-14 Laburnum Ave.
Flushing, NY 11355

(718) 762-7173
(718) 961-3654
(201) 463-0876

SEMINARS ON TAXES, INSURANCE
AND PENSION TOPICS

CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

K.V.RAO.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month 20 interesting questions will be asked and the answers published elsewhere in this issue. Readers are requested to contribute to this forum.

1. Which is the oldest Grand Prix (car) race, still run, in the world ?
2. Which is the biggest chain of fast-food stores in the world ?
3. Did any U S President ever take oath of office twice in the same year ?
4. Who is the first woman to climb Mt Everest ?
5. Which is the longest horse race ever conducted ?
6. Which metal resists 'corrosiveness' most ?
7. What is the temparature wherein both Centigrade and Farenheit are same ?
8. What is the beverage most liked by 'boys' in Armed Forces in USA ?
9. Tennis was in Olympics. Who won it last and when ?
10. What is the minimum age for a congressman in USA?
11. 'Christmus seals'- Who sells and why ?
12. Which bird can mimic man's voice, better than a parrot ?
13. Which city has more Police than New York ?
14. Who is the youngest Oscar winner ever ?
15. Which is the largest studio stage in the world ?
16. Who is the astronaut who orbited the earth in Mercury, Gemini and Apollo?
17. Which credit card do most people have ?
18. When was the last time when USA had no Vice President for one full year ?
19. Apart from blood, what is the food of vampire bats ?
20. Amongst man's closest "relatives", which mammal can not swim ?

Answers on page no........... 35

INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

INDIA BAZAAR

42-65 Main St., Flushing, N.Y. 11355
(718) 358-5252
OPEN 7 days 10:00 AM to 7:30 PM

NEW JERSEY
170 South Main St., Metuchen, N.J. 08840
(201) 549-8444
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
(201) 653-8116
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
(718) 458-7100
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
(718) 961-9311
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS

Mail orders shipped everyday by UPS/cod

GANESH GROCERIES

తెలుగు కళాసమితి న్యూజెర్సీ 1988 ఉగాది మిని కథల పోటీలో సాధారణ ప్రచురణకై ఎన్నికైన కథ

# చిల్లర



కె.రాజయ్య

'రైట్ రైట్' అన్నకండక్టర్ అరుపుతో సిటీ బస్సు కదిలింది. విజయవాడ బెంజ సర్కిల్ బస్ స్టాప్ నుండి బయలుదేరింది.

నేను ప్రతిరోజూ సాయంత్రం కాలేజీ వదలగానే బెంజి సర్కిల్‌కు వచ్చి అక్కడ నుండి సిటీ బస్సులో కృష్ణలంకలోని నా రూమ్‌కు వెళ్తూ ఉంటాను. బస్సులోని సీట్లన్నీ నిండుగానే ఉండేసరికి నేను, నాతోపాటు మరో నలుగు రయిదుగురు నిలబడే ఉన్నాము.

"టికెట్ టికెట్" అంటూ కండక్టర్ మా వైపు వస్తున్నాడు.

నిలబడి ఉన్నవారిలో ఒక అరవై అయిదేళ్ల వృద్ధుడు ఉన్నాడు. మనిషి నల్లగా, పీలగా ఉన్నాడు. గడ్డం బాగా పెరిగింది. తలజుత్తు బాగా చెదిరి చింపిరి చింపిరిగా ఉంది. అక్కడక్కడ చిన్న చిన్న అతుకులు వేసిన చొక్కాబాగా మాసిన పాతధోవతి ధరించి వున్నాడు.

కండక్టర్ టికెట్ కొరకు ఆ వృద్ధ వ్యక్తి వద్దకు వచ్చాడు.

"కాళేశ్వరరావు మార్కెట్‌కు ఇవ్వండి" అన్నాడు ఆ వృద్ధుడు కండక్టర్‌కు ఇరవైరూపాయలనోటు అందిస్తూ.

కండక్టర్ అతనివైపు ఎగాదిగా చూచి, "ఒక రూపాయి చిల్లర ఉంటే ఇవ్వు. రూపాయి టికెట్ కోసం ఇరవై రూపాయల నోటు ఇస్తావేమిటి?!" అన్నాడు ప్రపంచంలో ఉన్న మొత్తం కోపాన్ని, విసుగును తన గొంతులోనికి తెచ్చుకొని.

"లేదు బాబు"

"లేదా? అయితే దిగు దిగు హోల్డ్ఆన్"

డ్రైవర్ బస్సు ఆపాడు.

"దిగవయ్యా" కండక్టర్ గొంతులో కోపం విసుగు ఎక్కువయ్యాయి. ఆ వృద్ధుడు దీనంగా కండక్టర్ వైపు చూస్తూ అలాగే నిలబడి యున్నాడు.

"దిగమంటుంటే నీక్కాదూ చెప్పేది?" అంటూ గెంటినంత పనిచేశాడు.

"ఛీ ఛీ ఇలాంటివాళ్లు మాపాలిటి యముళ్లు. విసిగించి చంపుతారు" అంటూ మరొక్కసారి విసుక్కున్నాడు ఆ వృద్ధుణ్ని దింపాక.

నాకు ఆ వృద్ధునిపై జాలి కలిగిందేతప్ప కండక్టర్‌పై కోపం కలగలేదు. అందుకు కారణం 'కండక్టర్ జాబ్ చాలా విసుగుతోకూడిన జాబ్' అన్న నా అభిప్రాయమే కావచ్చు. నా ఈ అభిప్రాయమే అతనిపట్ల ఎలాంటి దురభిప్రాయమూ కలగకుండా చేసింది.



కాంధారి బస్‌స్టాప్ వచ్చింది. ఆ స్టాపులో ఒకే ఒక వ్యక్తి మాత్రమే నిలబడి వున్నాడు. ఎత్తుగా, ఎర్రగా హిందీ సినిమా హీరోలా ఉన్నాడు. లాల్చీ, పైజమా ధరించి చాలా నీటుగా ఉన్నాడు. అతను బస్సులోనికి రాగానే అతనితోపాటే వచ్చిన మంచి సెంటువాసన అతని స్థితిని తెలుపుతున్నది. ఆ వ్యక్తి టికెట్ కోసం కండక్టర్‌కు ఏభైరూపాయల నోటు అందిస్తూ "లీలామహల్‌కు" అన్నాడు.

నాకు ఆ వ్యక్తిపై జాలి వేసింది అతను ఎదుర్కోబోయే సమాధానాన్ని ఊహించుకొనే సరికి! అదిగో అప్పుడే జరిగింది ఓ విచిత్రం. కాదు అద్భుతం. కండక్టర్ టికెట్ కోసం ఏభై రూపాయల నోటు తీసికోవడము, టికెట్‌తోపాటు మిగతా చిల్లర ఆ వ్యక్తికి ఇవ్వడము, తన ప్రక్కనే ఆ వ్యక్తికికొంత చోటు ఇచ్చి 'కూర్చోండి' అంటూ మహానందంగా అనడము అన్నీ వెంట వెంటనే జరిగాయి.

అంతే! నాకు తెలియకుండానేనా చేతి చూపుడువేలు నాముక్కు మీదికి వెళ్లింది.

రూపాయి టికెట్‌కు ఇరవై రూపాయల నోటుకు చిల్లర ఇవ్వడం సులభమా? లేక నలభై పైసల టికెట్‌కు ఏభైరూపాయల నోట్‌కు చిల్లర ఇవ్వడం సులభమా?

మొదటిదే సులభమని తెలిసినా నేను కండక్టర్‌ను ఏమీ చేయలేకపోయాను పళ్లు పటపట కొర్కోవడం తప్ప.

నేను దిగవలసిన స్థలం వచ్చింది. "అసలు తిరకాసు ఎక్కడ ఉంది?" అంటూ ఆలోచిస్తూ బస్సు దిగాను. సమాధానము స్ఫురించిన వారు తప్పక నాకు తెలుపగలరు.

*

*******************************

**7th Telugu Conference of N.A.**
(Biennial Activity of TANA)

**July 1st - 2nd, 1989 at Central Campus University of Houston, Houston, Texas.**

Programs include Panel Discussions, Seminars, Cultural Activities, Youth and Alumni Association Meetings.

For information & Registration
V. Janardhan Reddy
16219 Larkfield Dr.
Houston, TX 77059
(713) 488-6367

*******************************

పై సమ్మేళన సందర్భముగా వెలువడు "మధురవాణి" ప్రత్యేక సంచికలో ప్రచురణార్థం రచనలను జనవరి 15, 1989 లోపల వంగూరి చిట్టెన్ రాజు, 16219 Larkfield Dr. Houston, Tx 77059 Phone (713) 493-9054 కు పంపించండి.




అసహనంగా వాచీ చూశాడు సత్యమూర్తి. పన్నెండు గంటలైంది. పోస్టాఫీస్‌లో హడావిడిగా పనులు జరుగుతున్నాయి. సత్యమూర్తి కడుపు మండుతోంది.

కారణం! మనియార్డర్ చేయాలని 'క్యూ'లో నిల్చుని గంటసేపైనా 'క్యూ' పెరిగిందేగానీ కౌంటర్ క్లర్క్ రాలేదు.

'క్యూ'లో జనమంతా ముచ్చట్లలో పడ్డారు. పక్క కౌంటర్లో క్లర్క్‌ను అడిగాడు సత్యమూర్తి ఎం.ఒ. క్లర్క్ ఏమయ్యాడని.

''వస్తాడు! వెయిట్ చెయ్యండి!'' అని.

ఒకటి... రెండు... పది... పధ్నాలుగు - ఎన్నిసార్లడిగినా సమాధానం ఒకటే, ''బయటి కెళ్లాడు! వస్తాడు కూర్చోండి'' అని. సత్యమూర్తి అసహనం తారాస్థాయినందుకుంది.

''ఆ కంప్లయింట్ బుక్ ఇలా ఇవ్వండి!'' అన్నాడు ఆఫీసు సూపరింటెండెంట్ దగ్గర కెళ్ళి.

ఆఫీసు సూపరింటెండెంట్ ఒక్కసారి సత్యమూర్తి వైపు ఎగాదిగా చూశాడు. ''కంప్లయింట్ బుక్ ఎందుకు? అసలు ఏమైంది?''

''ఏమైందా! గంట సేపయింది క్యూలో తగలడి - ఆ కౌంటర్ క్లర్క్ అసలు వున్నాడా లేడా?'' గంభీరంగా అన్నాడు సత్యమూర్తి.

''చూడండీ! ఏదో పని మీద బయటి కెళ్ళుంటాడు. కొంచెం ఓపిగ్గా వెయిట్ చేస్తే సరిపోతుంది! అంతేకానీ ఇలా అడ్డమైన వాటన్నిటికీ కంప్లయింట్ లివ్వడానికి ఇది ఏమన్నా మునిసిపాలిటీ అనుకున్నారా!?'' లెక్క లేనట్లు ఫైల్లోకి చూస్తూ అన్నాడు సూపరింటెండెంట్.

సత్యమూర్తికి ఛెళ్ళున చరిచినట్టయింది. కోపంతారాస్థాయి నందుకుంది.

''ఏమిటయ్యా! వెధవ సమర్థింపు. మనియార్డర్ కౌంటర్‌లో గంట సేపట్నించి క్లర్క్ లేకపోతే మీ కళ్ళు కనిపించడం లేదా! పైగా కంప్లయింట్ బుక్ ఇవ్వమంటే అడ్డమైన పనులని మళ్ళీ మాట్లాడడానికి... వుండాలి''

''ఏవిటయ్యా నువ్వనేది! కంప్లయింట్ ఇచ్చి ఏం చేస్తావ్?'' ధీమాగా అన్నాడు సూపరింటెండెంట్.

''ఇలా అడ్డమైన వాళ్ళందరూ కౌంటర్లలో వుంటే పబ్లిక్ సఫర్ అవుతారని బల్లగుద్ది చెబుతాను...'' జంకు లేకుండా అనేశాడు సత్యమూర్తి.

''షటప్! మర్యాదగా మాట్లాడు! ఇది ఆఫీసు''

''ఏంటయ్యా! ఇది ఆఫీసా! సంతకంటె ఘోరంగా లేదూ...'' సత్యమూర్తి వ్యంగ్యం.

''యూ ఫూల్...'', సూపరింటెండెంట్ ఆవేశం. కంప్లయింట్ బుక్ ఇవ్వనేలేదు. సత్యమూర్తి సూపరింటెండెంట్ చొక్కా పట్టుకుని అన్నాడు - ''డర్టీ ఫెలో ఈ దేశం ఇందుకే ఇలా తయారైంది!'' అని. అంతే!

ఫ్యూన్ వచ్చి సత్యమూర్తిని విడదీసి పక్కకు తోసు కెళ్ళాడు. ఆఫీసు స్టాఫంతా సినిమా చూసినట్టు చూస్తున్నారు.

మనియార్డర్ కౌంటర్లోకి క్లర్క్ వచ్చాడు. క్యూలో జనం సత్యమూర్తికి వత్తాసు రాలేదు. ఇదేమిటని క్లర్క్‌ను ప్రశ్నించలేదు. ఈ దేశం ఇంతే అన్నట్టుగా పని జరిగిపోతోంది.

\- శ్రీరామదాసు అమరనాథ్

---

WE CONGRATULATE DR. APPAJOSYULA SATYANARAYANA ASSOCIATE PROFESSOR OF COMPURTER FOR RECEIVING THE JESSE H. DAVIS MEMORIAL RESEARCH AWARD FOR HIS OUTSTANDING CONTRIBUTIONS TO SCHOLARSHIP at STEVENS INSTITUTE OF TECHNOLOGY, HOBOKEN, NJ. .... EDITOR, TJ.

718-899-5959 OPEN SEVEN DAYS A WEEK

ALI ENTERPRISES

AUDIO VIDEO OUTLET, INC.

73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

**PROFESSIONAL ASTROLOGICAL SERVICE**

COMPUTERIZED COMPATIBILITY MATCHING

**A VERY CONFIDENTIAL LISTING**

## జ్యోతిష ఫలితములు

జాతకములను పంచాంగపద్ధతిలో వ్రాసియిచ్చుట, వివాహ, ఉపనయన, గృహప్రవేశములు మున్నగు శుభకార్యములకు ముహూర్తము పెట్టుట, రాశి ఫలితములు వ్రాసి యిచ్చుట మొదలగునవి.

పేరు, నక్షత్రము, జన్మ దినము మొదలగు వివరములు దిగువ చిరునామాకు పంపండి.

For Details: Send name, Date of Birth, Place of Birth, Birthstar etc. to

**ACMS/IIDI**
**P.O. BOX 598**
**BARDONIA, NY 10954**

## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

*******************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
*******************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

###########################################

WATER -- THE WAY IT USED TO BE

NSA BACTERIOSTATIC WATER TREATMENT UNITS

* Costs less than 3 cents per gallon!
* 3 year Home Warranty!
* Can buy on Easy Installments!
* Answer to cleaner and safer water!
* Removes Chlorine, Bad Taste, Odors!
* Inhibits bacterial growth within the unit!
* No filters change ever!
* Price range $49 (portable) to $539 ( Whole House)

For Further Information and Free Brochure

Contact: Ramesh, Cartwright & Associates
32 Hadler Drive, Somerset,
New Jersey 08873.
(201) 819-4668

Name: ____________________

Address: ____________________

____________________

Phone: ____________________

Profession: ____________________

###########################################

**RAO S. KALLURI**

Accountant

OFFERS PROFESSIONAL SERVICES

IN

* Accounting
* Book Keeping
* Payroll Taxes
* Income & Sales Tax

32 Valiant Road
East Brunswick
New Jersey 08816
(201) 390 - 9123

DR. VENKAT N. KANUMALLA
POMONA, NEW YORK.

King Kulasekhara was ruling the Travancore Province in the olden days and he was a great devotee of Mukunda (One who gives liberation, MUKTI or Salvation). He composed a great prayer to the Lord to deliver us all and we are sure to get deliverance by chanting Mukunda Mala everyday. "Oh, Supreme Lord Mukunda, may every word that I utter be Srinatha, Bhakta-vatsala, Nāgasayana and Jagannatha. All glories be to that Devakinandana. All glories be to that glorious Lord Kirshna of vrishni dynasty, all glories be to that Megha Shyamala Krishna. Oh Mukunda, may I always prostrate at Your lotus feet and may I not forget your holy name even for a second."

"I am not praying to You to overcome my difficulties, nor to avoid punishments in the hell, nor to enjoy the heavenly opulances, but only to think of You forever in my heart. I am sure to get all these materialistic comforts for which I am destined due to my Janmāntara Samskāras; but what all I request You is to give me devotion to You for birth after birth. Whether I am placed in ehavens or hell, may I remember Your feet when I breath my last.

"How can I think of You LOrd Krishna, at the time of death when flum is choking my throat? Please encage my heart now itself at Your feet. May I alwasy think of Hari, that Nandanandana, with an ever-smiling face and glorified by all sages headed by Narada. May I constantly remember that form of Yours with Sankha, Chakra, GAda and Padma and I cannot find anything else even comparable to the Hari Charana Smarana Amrutham (Nectar of meditating on the feet of Hari). Oh, Narayana, in spite of Your being such Bhaktasulabha, how unfortunate it is that people are so grossly materialistic instead of surrendering to Your feet."

"In this ocean of gross elements: wife, children and wealth are only impediments for God-realisation and the only safe boat to cross-over is Vishnu Bhakti. Krishna, is there any other way of swimming across the material oceans except by resorting to devotional activities?"

"May I not live even for a second without doing Your service. May I not listen to anything other than Your Harikathas. May I not think of anything other than Madhava's glories. May I not be born at all if it is not for serving Lord Kesava."

"May my mouth always chant Kesava, my hands worship Sridhara, my ears listen to Achutakatha, my eyes see Krishna, my feet walk to Hari's temples and may my nose always smell that Tulasi offered at the feet of Mukunda."

"For Him, that Supreme Lord Lakshmi Nārāyana, this entire earth is but a speck of dust, the oceans a drop, the wind a exhalation, the sky a small aperture, insignificant all divinities and just pest all evil-minded demons."

"Oh Krishna, Gopala, Bhaktavatsala, Lakshminādha, Kamsāntaka, Gajendravarada, Mādhava, Rāmā-nuja, Jagadguru, Pundarikāksha, Gopīvallabha, I know none other than You to protect me."

"Oh Gopala Chuda-mani, You are the only rescue for me, and save me the same way You saved those gopikas."

"This Sri Krishna Mantram is the only chanting that can protect you, make you win over your enemies, the ssence of all Upanishads, the bestower of salvation and all wealth too. Chant and chant and chant Krishna always."

"Krishna Nāma Smarana is the only medicine for all our diseases, be they materialistic or spiritual."

"Without deep devotion to Lord Nārāyāna, any amount of poojas, yajnas or veda parayanas are just like gajasnanams.(An elephant after a clean bath, smears garbage all over its body.)

"My only prayer to You, my Lord Madhusūdana is - May You kindly make me the servant of the servant of the servant of the servant of You. Then my life would be sanctified."

"For this body which is always pestered by disease, old age and death, where is a better tonic except KRISHNA'S NAME."

"May Krishna protect, may Krishna save me, may I prostrate before Krishna and May I always chant Krishna, Krishna, Krishna"

"May I worship Narayana, May I always adore Nārāyana, may I chant always Nārāyana and May I always recollect the glorious Nārāyana Tatvam."

KSHĪRA SĀGARA TARANGASĪKARĀ
SĀRAPĀRAKITA CHĀRU MŪRTAYĒ
BHŌGI, BHŌGA SAYANEEYA SĀYINE
MĀDHAVĀYA MADHUVIDVISHĒ NAMAHA.

# కాలక్షేపం... కే. సరోజ

TORONTO, CANADA

యార్క్ యూనివర్శిటీ లైబ్రరీ ఆడిటోరియం హౌస్‌ఫుల్‌గా వుందా రోజు. అందుకు కారణం ఒక ప్రముఖ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో... శ్రీమతి ఎస్. జానకి బృందం లైట్ మ్యూజిక్ కాన్సర్ట్ జరుగుతోంది. ఆమె కోకిల కంఠంలో ఆలపిస్తున్న రాగం ఒక్కొక్కటీ.. శ్రోతల హృదయాలలో కోటి వీణలు మ్రోగిస్తోంది. ఆమె తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషలలో పాడుతున్న పాటలు... నయాగరా జలపాతంలా అద్భుతంగా సాగిపోతున్నాయి.

మంత్ర ముగ్ధులైన పలు ప్రాంతాల భారతీయులు "ఇప్పుడు... పదిహేను నిముషాల విరామం" అన్న అనౌన్స్‌మెంట్‌తో వాస్తవంలోనికి వచ్చారు. ఆరోజు శ్రీమతి జానకికి ఆతిథ్యమిచ్చిన.. ఆ సంస్థ తెలుగు ప్రతినిధి సుమలత, జానకిని వేనోళ్ళ పొగుడుతూ కోటి కళ్ళతో కాపలా కాస్తూ... ఆమె మిత్రులు తప్ప... అన్యులెవరూ జానకిని దగ్గరగా చూసేందుకూ — మాట్లాడేందుకూ ఏమాత్రం అవకాశం లేకుండా... రక్షకభటుడి కంటే ఎక్కువగా కట్టుదిట్టం చేసింది.

ఇంతలో ఒకామె... ఆ వ్యూహాన్ని ఛేదించుకుని "జానకక్కా! బాగున్నావా?" అంటూ కౌగలించుకుని... ముద్దుపెట్టుకుని.. "అక్కా! నేను నా అన్న పోయిన దుఃఖం నుండి ఇంకా తేరుకోలేదని బాధపడుతూండగా.. మీ యీ కచ్చేరీ జరగటం.. నా దుఃఖానికి ఉపశమనం. నీ ఋణం తీర్చుకోలేనక్కా" అంటూ బావురుమని ఏడ్చింది. జానకి ఆమె భుజం మీద అనునయంగా చేయి వేస్తూండగా, సుడిగాలిలా దూసుకువచ్చి, ఒక్క ఉదుటున ఆ స్త్రీని తోసి పారేసి.. జానకిని అవతలకు తీసుకెళ్ళింది సుమలత.

తిరిగి కార్యక్రమం కొనసాగింది.

మూడు గంటల అనంతరం మీరా భజనతో కచ్చేరీ ముగిసింది. టొరంటోలోని భారతీయప్రముఖుడు ఒకవ్యక్తి వేదిక మీదకు వచ్చి, జానకిని సత్కరించటం జరిగింది. ఆ తరువాత తెలుగుప్రజలే... మిగిలినవారి కంటే అధిక శాతంలో.. తెర వెనుకకు వెళ్ళి.. శ్రీమతి జానకితో ముచ్చటించి, ఆమెను అభినందించి.. ఆమెతో రకరకాల భంగిమలలో ఫోటోలు తీయించుకున్నారు. అప్పుడు కూడా సుమలత జానకి ఎవరితో మాట్లాడాలో, ఎవరితో మాట్లాడకూడదో సైగలు చేస్తూనే వుంది.

కళ్ళతో కాపలా కాస్తూనే వుంది.

అందువల్ల.. అహంకారపూరితురాలైన ప్రతిభలేని ఆ ప్రతినిధి రౌద్రాకారం చూసి.. తమకు జానకిని దగ్గరగా చూసి.. సంభాషించాలని బలీయమైన కోర్కె ఉన్నప్పటికీ చొరవచేయలేక పోయారు ఆమె మిత్రుల జాబితాలో లేని వ్యక్తులందరూను.

× × × ×

వారం రోజులు చెప్పుకోదగిన క్రొత్తదనం లేకుండా గడిచిపోయాయి. ఆరోజు తిరిగి యార్క్ యూనివర్శిటీలో "తూర్పు-పడమర" తెలుగు సినిమా ప్రదర్శింపబడుతోంది.

"ఇదిగో నిషా! మొన్న మీ యింటికి ఆరుద్ర గారొచ్చారుటగా. నన్ను పిలవలేదేం!" గట్టిగా ప్రశ్నించింది ప్రతినిధి సుమలత.

"జానకిని రెండురోజులుంచుకుని మా యింటికి నన్ను పిలిచారేంటి మీరు?" సాగదీసింది నిషా.

"ఆవిడ చాలా బిజీ."

"ఓహ్హో! మహా చెప్పొచ్చావులే... ఆరుద్రగారికేమన్నా తీరికూర్చున్నారనుకున్నావా? ఆయనకు ఒంట్లో కూడా బాగా లేదా రోజులు." మరింత గట్టిగా చెప్పింది నిషా.

"అయితే మాత్రం, నేను తెలుగుజాతి ప్రతినిధిని. అంటే మీ అందరి చేతా ఎన్నుకోబడిన దాన్ని. ఒక గొప్ప సంస్థలో నుండి మీ మంచి చెడ్డలు చూస్తూ.. మీకు వినోద కార్యక్రమాల ఏర్పాటు చేసే వ్యక్తిని. అయినా నిషా! రెండు బోడి కథలు వ్రాసినంత మాత్రాన నువ్వేదో గొప్పదాన్నయి పోయినట్లు ఎగిసి పడకు...."

"ఆఁ చేస్తున్నావులే తెగ... పెళ్ళి పేటాకులూ లేదు కాబట్టి.. అయినా ఏం పొడిచేశావుటా! అసలు నిన్నెవరు ఎన్నుకున్నారుటా? నేను మాత్రం ఎన్నుకోలేదు. నువ్వు పాడే నాలుగు లాల్లాయి పదాలకి, పాటలని పేరుపెట్టి.. మా ప్రాణాలు తీస్తూ.. పైగా నువ్వు టొరొంటోలో పి. సుశీలంతటి దానివనీ, ఎ. జానకంతటి దానవనీ.. ఎస్.పి. శైలజ కంటే గొప్పదానివనీ, ఒకటే బడాయి పోతున్నావుగా! ఆరోజు జానకిని దాచిపెట్టావ్.. నేను మాట్లాడాలని వస్తే నన్ను నెట్టి పారేశావ్.. సెయింట్ లూయిస్ తెలుగు సభలలో ఆమె ఎంతో ప్రేమగా మాట్లాడిందని నాఫ్రెండు చెబుతే.. నేను సరదా పడ్డాను. మీరు పడనిస్తేనా!" చేతులు తిప్పింది నిషా.

"నా యిష్టం. రేపు శోభారాజు వచ్చినా.. పి. సుశీల వచ్చినా.. మరెవరు వచ్చినా.. నిన్ను మటుకు పిలిచినా పరిచయం చెయ్యను".

"అవునవును... నువ్వు ఎంతకైనా తగుదువు. మొగాడిలా ఫోర్ సులావుగా!"

"నువ్వు మీ ఆయన సంపాదన తింటూ — గుమ్మాలు పట్టుకుండా ఊరిపోతున్నావ్‌గా! చదువా! సంధ్యా! ఏమీ లేదుగా! ఎప్పుడు తెలుగు నవలలూ, రచయితలూనూ.. అసలు నీవ్వుపిలిచినా రాను. కథలు వ్రాసేవాళ్ళని చూసేందుకు."

"ఏం, నిన్ను చూస్తే, నీ మీద కథ వ్రాస్తారనా! మరి అంత యిష్టం లేని దానివి.. పిలవలేదని యింత గింజుకుంటున్నావేం! ఈ పోజెందుకూ?"

"రావటం, రాకపోవటం నా యిష్టం. తెలుగు భాషకు సంబంధించిన ఏ కార్యక్రమం జరిగినా నాకు ఆహ్వానం వచ్చి తీరాల్సిందే!" నొక్కి వక్కాణించింది సుమలత.

"ఆహా! పాపం.. వచ్చేనెల్లో మల్లాది, ఆపైనెల్లో సినారె, ఆపై నెల్లో పోతుకూచి.. ఆ తరువాత పురాణం అందరూ వస్తున్నారు. నువ్వెంత మొత్తుకున్నా పిలిచేది లేదు." కసిగా అంది నిషా.

"ఎంత గర్వమే నీకు."

"ఎంత పొగరే నీకు."

ఇద్దరూ రెచ్చిపోయారు.

అసలే అహంభావి అయిన సుమలత నిషా పోనీటైల్ పట్టుకుని గట్టిగా లాగింది. నేను తక్కువ తిన్నానా అన్నట్లు.. చీర నడుం చుట్టూ బిగించి.. ఝాన్సీ రాణీలా రంగంలోకి దిగింది నిషా. సుమలత బన్‌లో వేసుకున్న ముడిని చిందరవందర చేసి పారేసింది. సుమలత నిషా కళ్ళజోడు లాగిపారేసింది. క్షణంలో ముక్కలైందా కళ్ళజోడు. ఇద్దరూ కోపంతో చీర కుచ్చెళ్ళు పీకేసుకున్నారు. ఈ భాగోతమంతా వాష్‌రూము దగ్గర జరిగింది.

సినిమా మధ్యలో వీళ్ళిద్దరూ వాష్ రూము కెళ్ళటం మూలంగా.. ఈ విషయం మరెవ్వరికీ తెలిసే అవకాశం లేకపోయింది. తెలిసినా సిగ్గుపడని మనస్తత్వం యిద్దరిదీ కదా.

(మిగతా వచ్చేసారి)

కొంచెం స్థిమితపడిన తరువాత .. ఇద్దరూ సారీలు చెప్పుకుని కోకలు సరిచేసుకుని చెరొక వాష్ రూములోకి దూరారు.

× × × × ×

అది బే ఏర్యా లోనున్న వినాయకుడి దేవాలయం. అక్కడ ఆరోజు హోమం జరుగుతోంది. ఆ మంత్రోచ్ఛారణ చాలామందికి అర్థం కావడం లేదు. వాళ్ళకు కాలక్షేపం కావటం లేదు.

"ఇదిగో! శారదా. మొన్న జానకి గారి కాన్సర్ట్ బ్రహ్మాండంగా వుంది. నువ్వు నిజంగా మిస్సయ్యావ్". చెప్పింది వాణి.

"అవును కో! ఆరోజు వీలు కాలేదు నాకు. అయినా ఆవిడ మా చుట్టమేగా!" చుట్టం అన్న పదాన్ని వత్తి పలికింది శారద.

"చుట్టమా! ఎట్లా? మీరు అరవ్వాళ్ళుగా?"

ఆశ్చర్యం ప్రకటించింది వాణి.

"అయ్యో! మా మూడో వదినెకి నాలుగో మేనమామ బావమరిది భార్యగా!"

"మరి తెలుగే ఎక్కువగా మాట్లాడుతుందిగా!"

"ఆఁ, ఆఁ... అరవ్వాళ్ళే. చిన్నప్పుడెప్పుడో ఆంధ్రాలో వుండిలే."

జానకి చిన్నతనమంతా తనకు తెలిసినట్లే చెప్పింది.

"ఏమిటర్రా! జానకి గురించి మాట్లాడుతున్నారా? అసలామె మరాఠీ" చెప్పింది మరాఠీ మధుమతి.

ఈసారి విస్తుపోవటం శారదా వాణీల వంతైంది.

"పూనాలో మా వారి బంధువులు వాళ్ళు.. తరువాత గుంటకల్ లోనో... గూడూరు లోనో సెటిలయ్యారు"

"కాదు" అని శారదా, "ఔనా!" అని వాణీ, "అవునంటే అవును" అని మధుమతీ.. మొత్తం మీద అక్కడ తని ఆ గాయని గురించి వీళ్ళ వాదోపవాదాలు తారాస్థాయిలో సాగుతున్నాయి.

ఇంతలో కన్నడ కస్తూరి రంగ ప్రవేశం చేస్తూనే "జానకి గారు మా పెద్దక్క చిన్నాడపడుచుకి పెద్దాడపడుచు" అంటూ నవ్వింది.

'అబ్బురం, ఆశ్చర్యం!'.. బుగ్గలు నొక్కుకుంది వాణి.

"వీళ్ళవన్నీ అబద్ధాలు" అనుకుంది శారద.

"కావచ్చునేమో!" అనుకుంది మధుమతి

"నేనే నిజం చెప్పాను" కించిత్ గర్వపడింది కస్తూరి.

వీళ్ళ చర్చ.. కొద్దిదూరంలో వుండి గమనిస్తున్న ఓ పెద్ద మనిషి.. వీళ్ళను సమీపించి..

"ఎందుకర్రా! ఇంత గొడవ, జానకి స్వచ్ఛమైన తెలుగు వ్యక్తి. గుంటూరు ప్రాంతం.

"మరి ఆ విభూతి?" అందరూ ఏకంగా అడిగిన ప్రశ్న.

"అదేదో మదరాసులో బ్రతుకు తెరువు కోసం! తల్లుల్లారా.. మీకు పుణ్యముంటుంది. దయచేసి ఇక ఆపుతారా ఈ సంభాషణని!" ఆయన అడిగిన విధానం కంటే ఆయన వయస్సుకే ఎక్కువ గౌరవాన్నిచ్చారు ఆనాటి మహిళలు.

ఆ తర్వాత.. వాణి ఎక్కడైనా కనిపిస్తే సరి శారద ముఖం మాడిపోయిన పెసరట్టులా పెట్టుకోవడం ప్రారంభించింది.

నిజానికి జానకి గురించి ఆరోజు మాట్లాడిన ఆ వాళ్ళకు గానీ, ఆ పెద్దమనిషికి గానీ ఎవరికీ నిజం తెలియదు . . . .

---

(ఇందులో పేర్లు కేవలం కాకతాళీయమే. ఎవరినీ ఉద్దేశించినవి కాదు . . . .

రమామణి (కె.వి).


## Message to Non-Resident INDIANS WORLDWIDE

**YOU CAN EARN INTEREST ON NRI DEPOSITS IN INDIA**

**UPTO 17.92% PER ANNUM ON YOUR NON-RESIDENT RUPEE (NRE) DEPOSITS**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**UPTO 11.34% PER ANNUM ON FOREIGN CURRENCY NON-RESIDENT (FCNR) DEPOSITS**
(Yield for a 3-year deposit with reinvestment plan)

The deposits are:
- Repatriable.
- Free of income tax and wealth tax in India.
- Free of gift tax for gifts to close relatives.

There are various attractive schemes to suit individual needs.

For details and personalized service contact any of our nearest overseas branches or any of our 1701 branches in India.

Effective FCNR Rates From August 1, 1988 US$

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 1 Year | 9.50% | 9.73% |
| 2 Years | 9.75% | 10.49% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया (भारत सरकार का उपक्रम)
**Bank of India** (Government of India Undertaking)

Call for Further Information
Our Toll-Free Number: **1-800-232-2828**
(Outside New York)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India.

IN U.S.A. and WEST INDIES contact:

**NEW YORK BRANCH**
277 Park Avenue
New York, NY 10172
(212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
555 California Street
Suite #4444
San Francisco, CA 94104
(415) 956-6326

**WEST INDIES BRANCH**
P.O. Box 694
Grand Cayman
Cayman Islands
West Indies

Correspondence invited :

M01. For a highly qualified brahmin gentleman, 32 yrs, 5'6" tall, working in the US; From well educated brahmin girls. Wr to adr below (MPKMN)

M02. For a well quailified brahmin gentleman,27 yrs 5'8"tall,working in India; From educated US PR/CT brahmin girls. Call Dr.Swarna at (714)625-5810.

M03. For a well quailified brahmin gentleman,27 yrs 5'6"tall,MS(CS) employed in USA; From well educated brahmin girls. Call Mr. Sastry at (214)517-7077.

M04. For a well educated brahmin gentleman,28 yrs, 5'10"tall, Employed; from educated US Immgr/citizen brahmin girls. Write to address given below (MMANY)

M05. For a brahmin gentleman, 25 yrs, 5'9" tall, MD(US) doing residency,US citizen; from educated brahmin girls. Write to addr. given below. (MSGTN)

M06. For a brahmin gentleman, 26 yrs, 5'8" tall, MD(US) doing residency,US citizen; from educated brahmin girls. Write to address given below.

M07. For a well educated brahmin gentleman,25 yrs 5'9"tall, Working in US; From US resident/citizen brahmin girls. Call Mr.Murthy at (718)358-2033.

M08. For a Andhra Vysya gentleman, 26 yrs, 5'11" tall, working in India; From attractive US im/ctzn girls. Please call Mr. Chetty at (301)667-1316.

M09. For Well educated Brahmin gentleman, 33 yrs, 5'4"tall, residing in US; from educated brahmin girls, GC/CT of US. Call Dr.Vuppala (201)536-2161.

M10. For a Viswa-brahmin gentleman,34 yrs,5'9"tall PhD, working in India; From US resident/citizen brahmin girls. Call Mr.Eshwar at (516)358-7842.

M11. For a brahmin gentleman,29 yrs, 5'5"tall,MBBS, working in India; From educated brahmin US im/ctzn girls. Please call Mr. Raju at (713)493-9054.

M12. For highly educated Brahmin gentleman,32 yrs, 5'8"tall, residing in US; from educated brahmin girls, GC/CT of US. Call Dr.Varanasi 814-237-5231.

M13. For Well educated Brahmin gentleman, 30 yrs, 5'8"tall, MS(Eng) employed in US; from educated brahmin girls. Call Dr.Kamalakar (201)548-5587.

M14. For a educated brahmin gentleman, 27 years, 5'5"tall, well employed in US, US/PR; From educated brahmin girls . Mr.RaviShanker at (914)634-9616.

M15. For a highly educated brahmin gentleman,28 yrs 5'6"tall, PhD candidate; From educated brahmin US PR/CT girls. Call Mr. Chalam (803)654-8499.

M16. For well educated brahmin gentleman, 35 yrs, 5'7"tall, residing in US; from educated brahmin girls,PR/CT of US. Call Mr.Vemparala 518-438-4296.

M17. For well educated Naidu gentleman, 28 yrs, 5'7"tall, working in US; from educated naidu girls, PR/CT of US. Call Mr.Swamy at 718-358-2033.

F18. For a brahmin girl, 27 years,5'1" tall;BS(EE) Employed,US citizen; From well qualified brahmin gentlemen in US. Write to address given below.

F19. For a brahmin girl, 21 yrs, 5'3" tall;medical student, US citizen; From well qualified brahmin gentlemen in US. Write to address given below.

F20. For a telugu(Y) brahmin girl, Double MA in Journalism & Linguistics.30 years,5'3" tall, only child. From telugu brahmin professional men under 35 yrs old. Contact girl's uncle at (201)767-6225.

F21. For a educated beautiful brahmin girl,28 yrs, 5'1"tall;MS Student;From well settled professional brahmin gentlemen, US PR/CT;Wr to adr below(FXPNJ)

F22. For a highly educated brahmin girl,30 years, 5'1" tall; US immgrnt; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(FLBNY)

F23. For a educated brahmin girl,24 years,5'5"tall Graduate Student in India. From US immigrnt/citizen brahmin gentlemen. Pl Call Mr.Kasturi (516)935-0227

F24. Brother looking for professional,handsome boys for good looking well educated 24 and 21 year US/PR Reddy girls, sys.analyst jobs. Call (203)658-2373.

F25. For a telugu vydeeki brahmin girl, harithasa gotram,23 yrs,MBBS,presently in US;w/ trad. values, very attractive. From telugu brahmin professional men <30 yrs. Contact girl's uncle (201)767-6225.

F26. For a well qualified brahmin girl, 31 years, 5'8"tall;US/PR;grad student;From educated brahmin gentlemen in US. Call Dr.Vuppala (201)536-2161

F27. For a brahmin doctor, 40 yrs, 5'tall, well employed;US citizen; From well qualified brahmin gentlemen in US. Call Ms.Brinda at (516)358-7842.

F28. For a highly educated brahmin girl, 32 years, 5' tall, US Perm.Res; From well qualified brahmin gentlemen in US. Call Ms.Brinda at (516)358-7842.

F29. For a viswa-brahmin girl,28 yrs,5'1"tall;MBBS, working in India; from telugu gentlemen, US PR/CT. Please call Mr. Eshwar at (516)358-7842

F30. For a well educated brahmin girl, 26 years, 5' tall; MS,In India; From well qualified brahmin gentlemen in US.Call Mr.Chandrasekhar (516)624-8393

F31. For a well educated brahmin girl, 26 years, 5' tall; BS,In India; From well qualified brahmin gentlemen in US.Call Mr.Chandrasekhar (516)624-8393

F32. For a educated brahmin girl,24 years,5'1"tall working in NY; From US immigrnt/citizen brahmin gentlemen. Write to address given below. (FZYNY)

F33. For highly qualified brahmin girl,27 yrs,5'2" tall;living in UK; from settled brahmin gentlemen, US PR/CT. Call Mrs.Rama Devi at (313)855-6332

F34. For a well educated brahmin girl, 25 years, 5'3" tall; MS(CS); From well qualified brahmin gentlemen US PR/CT. Call Mrs.Usha (919)848-9641

F35. For well educated brahmin girl, 19 yrs, 5'3" tall living in India;From well qualified brahmin gentlemen in US PR/CT.Call Dr.Sujatha (516)624-8393

F36. For a educated brahmin girl,24 years,5'1"tall working in NY; From US immigrnt/citizen brahmin gentlemen. Write to address given below. (FZYNY)

M 37. Brother looking for alliances from immigrant/citizen girls for 25 year old handsome Physician doing residency in Warnagal. Please contact (201) 769-8579

M 38. For a cute 25 yr. old Madhwa Brahmin boy from a very respectable family, Bharadwaja gothram, 5'4", BS(EE),MBA, very well employed. US Citizen from well qualified professional girls in US. IIDI, POB 598, Bardonia,NY10954

- Continued on Page 19

F 39. For a Telugu Niyogi girl of 25 yrs. 5'6" finished MBBS in 1986 and presently working in Hyderabad form brahmin professionals. FRGNJ

F 40. For a MBBS brahmin girl, 24, 5'1", doing residency in New Delhi form a respectable family, from Medico brahmin boys. (313) 981-0107

F 41. For a Telugu Brahmin girl MS(Life Sci.) M.Phil (Microbio), 24, 5'6" residing in India from well-settled, well qualified brahmin gentlemen above 5'10".

F 42. For a Telugu Brahmin girl, MS(Genetics) 24, 5'2" residing in India from Well qualified well settled Telugu Brahmin Gentlemen.

Address for F41 & F42: Ramana K. Rao, Plot No.16, Sriramnivas, Laxminagar, Secunderabad-500 003, A.P. India.

F 43. Slim, attractive, educated issueless vegetarian widow 36 years, invites correspondence and photograph from South Indian Hindu Professionals. FJNOH

F 44. Parents seek alliance for Graduate working immigrant Kamma Girl, 24, 5'3", fair, from educated men in USA. FDVNY

**Matrimonial correspondence/enquiries & information may be sent to : TFAS - MS, P.O.Box 775 Basking Ridge, NJ 07920.**

TFAS, Telugu Jyothi nor any of its members are not responsible for any consequences resulting out of this column.

# రాజాలక్ష్మి అవార్డుల ప్రదానం

[ఆంధ్రప్రభ ప్రతినిధి]

మద్రాస్, నవంబర్ 19: వివిధ రంగాల్లో ప్రఖ్యాతులైన వ్యక్తులకు ఏటా ఇచ్చే 'రాజాలక్ష్మి ఫౌండేషన్' అవార్డులను 1988 సంవత్సరానికి గాను ప్రముఖ కవి, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. నారాయణరెడ్డి, చీరాల మహిళా కళాశాల అధ్యాపకుడు శ్రీ నాగభైరవ కోటేశ్వరరావులకు బహూకరించారు. శనివారం నాడిక్కడ రాణీసీతైహాలులో జరిగిన సభలో 'ఫౌండేషన్' మేనేజింగ్ ట్రస్టీ శ్రీ పి.వి. రమణయ్యా రాజా డాక్టర్ సి.నా.రే.కు అవార్డు కింద 25 వేల రూపాయల చెక్కును అందచేశారు. నగదుతోబాటు అవార్డు గ్రహీతను ఫౌండేషన్ 15 రోజుల పాటు అమెరికా సందర్శించి వచ్చే వీలును కల్పిస్తుంది. సి.నా.రె.కు శ్రీ రామోజీరావు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. శ్రీ నాగభైరవ కోటేశ్వరరావుకు 'రాజాలక్ష్మి సాంస్కృతిక' అవార్డుకింద 5 వేల రూపాయల చెక్కును శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ పి.ఓబుల్‌రెడ్డి ప్రసంసాపత్రాన్ని అందజేశారు.

ఈ అవార్డును ప్రతిఏటా ఆగస్టు 15న ప్రకటించి నవంబర్ 19న శ్రీ రమణయ్యా రాజా జన్మదినోత్సవం నాడు బహూకరిస్తూ వస్తున్నారు. అవార్డును ప్రవేశపెట్టాక తొలిసారిగా శ్రీశ్రీకి ఈ అవార్డునిచ్చి సత్కరించినట్లు స్వాగతోపన్యాసం చేసిన డాక్టర్ ఇట్టా సాంబశివయ్యా అన్నారు. సభకు ప్రముఖ పారిశ్రామికవేత్త, కళాప్రియులు శ్రీ పి. ఓబుర్‌రెడ్డి అధ్యక్షత వహించారు.

సి.నా.రె., నాగభైరవలను ఈ అవార్డులకు ఎంపిక చేయడంలో ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ రమణయ్యా రాజా నిష్పక్షపాతంగా వ్యవహరించారని, శ్రీ రాజా జన్మదినం సందర్భంగా అవార్డులను బహూకరించటం ఆనందదాయకంగా ఉందని తన అధ్యక్షోపన్యాసంలో శ్రీ ఓబుల్‌రెడ్డి అన్నారు.

ఆంధ్రదేశంలో కవిగా సి.నా.రే.కి గల స్థానాన్ని వివరిస్తూ సాహితీ రంగానికి గత 3 దశాబ్దాలకు పైగా ఆయన చేసిన సేవలను. శ్రీ ఓబుల్‌రెడ్డి వివరించారు.

'ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా' అధ్యక్షుడు శ్రీ సి.హెచ్. రామోజీరావు సభకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. 'సి.నా.రె. కేవలం కవిత్వం వ్రాయడమే కాదు, అద్భుతశైలిలో వినిపించగల దిట్ట, శ్రోతలను మైమరిపించగల వక్త, ఉద్రూతలూగించే వ్యాఖ్యాత, అసాధారణ ఖ్యాతి గడించిన విద్యావేత్త'. అని శ్రీ రామోజీ రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్‌గా సి.నా.రె. ఎంతో సేవ చేస్తున్నారని, కొన్ని వేల పాటలు రాసినా 'నభ్యత' హద్దులు మాత్రం దాటలేదని శ్రీ రామోజీ రావు అన్నారు. కవితా రచనలో అవిశ్రాంత పోరాటం నల్పుతూ ఏడాదికో గ్రంథాన్ని వెలువరిస్తున్న శ్రీ సి.నా.రె.కు నేడు రాజ్యలక్ష్మి అవార్డుని బహూకరించటం ఆనందదాయకం అని అన్నారు.

శ్రీ నాగభైరవ సాహితీ రంగంలో దిట్ట అని వినడమే తప్ప ఆయన రచనలను ఇంతవరకూ చదివే అవకాశం తనకు లభించకపోవటం లోపంగా భావిస్తున్నానని రామోజీ అన్నారు. శ్రీ రాజాలక్ష్మి సాంస్కృతిక అవార్డు శ్రీ నాగభైరవను వరించటం ఆయన సాహితీ కృషికి దర్పణం పట్టడమేనని ఆయన అన్నారు. సమాజానికి మంచిచేసే వాళ్ళను సత్కరించటం సంస్కారవంతుల లక్షణం అని శ్రీ ఓబుల్‌రెడ్డి చెప్పిన దానిలో ఎంతో నిజం ఉందని శ్రీ రామోజీరావు అన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ రమణయ్యా రాజాను శ్రీ రామోజీ ప్రత్యేకంగా అభినందించారు. తనకు జరిగిన సత్కారానికి శ్రీ సి.నా.రే. కృతజ్ఞతలు తెలుపుతూ వక్తగాకాదు, సన్మాన స్వీకర్తగా మాట్లాడుతున్నానని చెప్పారు. కవులకు గమనమే తప్ప గమ్యం ఉండకూడదన్నారు. "నడక నాతల్లి-పరుగు నాతండ్రి-సమత నాభాష-కవిత నా శ్వాస" అనే కవితా పఠనం ద్వారా కవిత్వపు గొప్పదనాన్ని శ్రీ సి.నా.రె. వర్ణించారు. తన పుస్తకాన్ని ప్రచురించటానికి శ్రీ ఓబుల్‌రెడ్డి ముందుకు రావడం తనకెంతో సంతోషాన్ని కల్గించిందని అవార్డు పొందిన శుభసందర్భంగా శ్రీ సి.నా.రె. అన్నారు.

రాజాలక్ష్మి అవార్డును తొలిసారిగా ఒక 'కవి' [శ్రీశ్రీ]కి ఇచ్చారని. మళ్ళీ పదేళ్ళ తర్వాత 'కవి'ని ఈ అవార్డుకు ఎంపిక చేయడం తనకెంతో ఆనందాన్ని కల్గించిందని సి.నా.రె. అన్నారు.

విద్య, వినయం, వితరణ, విజ్ఞానం ఈ నాలుగు లక్షణాలు మేళవించిన వ్యక్తి శ్రీ రమణయ్యా రాజా అని తనకు అవార్డు బహూకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ నాగభైరవ అన్నారు. నేటి అస్తవ్యస్త సమాజానికి యువతరమే నడుంకట్టాలని చెబుతూ, యువశక్తిని ప్రేరేపించే రచనలనే తను కొనసాగించదల్చుకున్నానని శ్రీ నాగభైరవ ఈ సందర్భంగా ప్రకటించారు.

సభకు వ్యాఖ్యాతగా వ్యవహరించిన డాక్టర్ వప్పు వేణుగోపాలరావు సభను ఆది నుంచి అంతంవరకు చెణుకులతో, ఎంతో రసవత్తరంగా నిర్వహించారు. దక్షిణాది రాజకీయ భీష్మాచార్యులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ ఓబుల్‌రెడ్డి, రామోజీరావులు పిత్రార్జితమైన సంస్థలకు వారసులు కాదని, స్వయం కృషితో, మేధాశక్తితో ఈనాడు పైకొచ్చారని అందుకు వారికి నేను జోహార్లర్పిస్తున్నానని అన్నారు. అవార్డు గ్రహీత సి.నా.రె.ని ఉద్దేశిస్తూ దక్షిణాదిన కవిగా ఉండి వైస్-ఛాన్సలర్ అయిన ఘనత కేవలం సి.నా.రె.కే దక్కిందని ఆయన అన్నారు.

గ్లామరున్న కవి సి.నా.రె. అని చెబుతూ, ఈ సంవత్సరం అవార్డు గ్రహీతలిద్దరూ సాహితీ రంగానికి చెందినవారే కావటం ఆనందంగా ఉందని శ్రీ గొల్లపూడి అన్నారు.

శ్రీ నరాల రామారెడ్డి, డాక్టర్ మూర్తి ఎస్. ఉప్పల, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం ప్రభృతులు అవార్డు గ్రహీతల గొప్పతనాన్ని ఫౌండేషన్ సాంస్కృతీ రంగానికి చేస్తున్న విశిష్ట సేవలను గురించి ప్రసంగించారు.

ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ రమణయ్యా రాజా నెహ్రూ శత జయంత్యుత్సవాల సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాల పట్టభద్రులు విదేశాలలో ఉన్నత విద్య నభ్యసించేందుకై 25 వేల రూపాయల స్కాలర్‌షిప్ లోన్‌ను ప్రకటించారు. రమణయ్యా రాజా పుత్రులు శ్రీ పి.వి. కృష్ణారావు, వెంకటరావులు వేదిక నలంకరించిన ప్రముఖులతోపాటు శ్రీ ఎన్.పాండురంగ, డాక్టర్ వేణుగోపాలరావులను శాలువాతో సత్కరించారు. మనుమరాళ్ళు కుమారి వాణి, పావనిలు పుష్పగుచ్ఛాలందించేశారు. శిల్పి మేజర్ అశోక్ కుమార్‌ను శ్రీ రమణయ్యా రాజా శాలువాతో సత్కరించారు.

కార్యక్రమానికి ముందు కుమారి ప్రియా రాజేంద్రన్ భరతనాట్య ప్రదర్శన జరిగింది.

శ్రీమతి సరోజ్ వి. గురుస్వామి వందన సమర్పణ చేశారు. ప్రముఖుల ప్రసంగాలతో రక్తి కట్టించిన నేటి ఈ అవార్డుల ప్రదానోత్సవ సభ 4 గంటల పాటు జరిగింది. ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంతో జాతీయ గీతం అయ్యేంతవరకు ఉండి, తమ ఆనందభూతుల్ని వ్యక్తం చేసిన నేటి ఈ సభకు మించు మించు చెన్నపురి ప్రముఖులంతా విచ్చేయడం విశేషం.

(ఆంధ్రప్రభ, నవంబరు 20, 1988)
నుండి.

తెలుగు కళాసమితి రాజ్యలక్ష్మి అవార్డు గ్రహీత సి.నా.రె. కు "కే.వి.రావు - జ్యోతి రావు" అవార్డును ప్రతి సంవత్సరం బహూకరించడం మీకు విదితమే. ఈ అవార్డు స్వీకరించుటకు శ్రీ సి.నారాయణ రెడ్డిగారిని ఏప్రెల్‌లో జరుగు ఉగాది ఉత్సవమునకు రమ్మని ఆహ్వానించడమైనది. తె.క.స. శ్రీ నారాయణరెడ్డిగారిని అభినందిస్తున్నది.

%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%

Acknowledgements

We wish to thank 1. **Lakshmi Saree Palace, Fairfield, NJ, 2. Cards & Gifts, Indo-Pak Grocery, Parsippany, NJ, 3. Thoga Viswam, Edison, NJ and 4. Zacros International Jewelry, Massachussettes** for participating in the Bazaar held on Nov. 12, 1988 and for their generous donation of $120 towards the gifts on that day...M.D.N. Rao (TFAS).

%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%

INVESTMENT MANAGEMENT

## STOCKS, BONDS & OPTIONS

## DISCOUNT BROKER



*Gives*

**FULL-SERVICE**

1. Investment Information
2. Savings on Commissions
3. Retirement Accounts: IRAs & KEOGHs

**Vaikunta Murty Gulivindala**

**WILLIAM M. CADDEN & CO.**
100 WALL STREET, 21st Floor, New York, New York 10005
**800-221-2889 MURTY 212-747-5018**
MEMBER, NASD / SIPC

---

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412,1 Hanson Pl
BROOKLYN,N.Y.11243

(718) 622-4300

---

## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

---

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS,NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన రచన

# పెళ్ళి

పరేశ్ ఎన్. దోషి

ఏమిటి అలా చూస్తున్నారు?

ఏమిటి మీలో మీరే గుసగుస లాడుకుంటున్నారు?

'ఈమేనా ఆ లేచిపోయిన ఆడది?' అనుకుంటున్నారా?

ఆ, అలా వెళ్ళిపోతున్నారేం? మంచో - చెడో, తప్పో - ఒప్పో నే చెప్పేది వినరా?

అలా వినకుండా వెళ్ళిపోవడానికి వీల్లేదు! మొదటి నుంచీ మీరంతా యింతే. ఆడదానికి తన అభిప్రాయాన్ని వెల్లడి చేసే స్వాతంత్ర్యమే యివ్వలేదు మీరు. ఎవరైనా అలా చేసినా మీరు వినిపించుకోలేదు. తన యిష్టాను సారంగా ఆడదాన్ని బ్రతకనిచ్చారూ మీరు? పెళ్ళి చూపుల్లో 'అమ్మాయి నచ్చిందా?' అని అబ్బాయి నడిగారే గాని, 'ఈ పెళ్ళి నీకిష్టమేనా?' అని పెళ్ళికి

> చలం దివ్య స్మృతికి
> అంకితం
>
> పెళ్ళి
> పెళ్ళంటే ఏమిటి?
> పిలుపు వేదమంత్రంలా, భుజం చుట్టూ వేసిన చేయి తాళిలా, ప్రొటెక్టివ్ లేయర్‌లా, రక్షణ వలయంలా. కలిసి గడిపేది క్షణం అయినా అది పదిలంగా మనసులో నిలిచిపోయేలా, ఒకరి నెత్తిమీద మరొకరు అనురాగపు గొడుగులు ఎత్తి పట్టు కోవాలి.
>
> అదీ పెళ్ళంటే

ముందు అమ్మాయిని ఏనాడైనా అడిగారా? అలా చేస్తే, ఆడవాళ్ళకు సమస్యలే ఎందుకుంటాయండి?! ఆడ దాన్ని కూడా మనిషిగా గుర్తిస్తే యింక కావలసిందే ముంటుంది?

ఇవాళ మాత్రం మీరు చేస్తున్నదేమిటి? నేనొక కులటనని, లేచిపోయిన సిగ్గుమాలిన ఆడదాన్నని ఏవేవో తిట్టుకుంటూ వెళ్ళిపోతున్నారు! 'అసలు ఏం జరిగిందీ?' అని ఒక్కరన్నా అడిగారా నన్ను? నేను చెబుతున్నది కూడా వినిపించుకోకుండా వెళ్ళిపోవడానికి ప్రయత్నిం చారే! అసలు నన్నా పేర్లు పెట్టి తిట్టే అధికారం ఎవరిచ్చారండి మీకు?

మీరందరూ 'నిజాని'కి భయపడతారు. నిజం చెప్పే వాళ్ళని దుయ్యబడతారు! చలంగారిని మాత్రం వదిలి పెట్టారా మీరు? ఆయన అన్నది పచ్చినిజం, అందుకే కష్టంగా అనిపించింది మీకు. దైవమిచ్చిన భార్యలోనేమో అన్నారాయన, 'ఈ దేశంలో ఆడపిల్ల కావడం ఎంత నీచం! తండ్రీ, భర్తా చేసిన పాపాలన్నీ, బాధ్యతలన్నీ ఈ అమ్మాయి మీద తోసెయ్యడం ఎంత సులభం!' అని. అయినా మీకు రుచించవు లెండి ఈ మాటలు...

నా పెళ్ళిచేసి తన చేతులు దులుపుకున్నారు మా నాన్నగారు. పెళ్ళిచూపుల్లో నేను అతనికి నచ్చానుట. పెళ్ళయిపోయింది. అతను నచ్చాడా? ఈ పెళ్ళి నీకిష్ట మేనా అని నన్నెవరూ అడగలేదు. అయినా సరే, పోనీ లెమ్మనుకున్నాను! ఇప్పుడు నాకు నా తండ్రి ఇంట్లో స్థానం లేదని నాకు తెలుసు. నేను వెళ్ళాలని కూడా అనుకోవడం లేదు. ఎప్పుడైనా పలకరింపుకోసం వెళ్ళాల్సి వస్తే అడగాల్సిన నాలుగు అడిగి, జవాబు రాబట్టి మరీ వస్తాను!

మీరందరూ ఆశించేదేమిటి? పెళ్ళి కాగానే స్త్రీకి తన భర్తమీద ప్రేమ కలగాలి. భర్త పట్ల భక్తి కలగాలి. భర్తని దేవుడిలా చూసుకోవాలి. మీలో కొందరు కవులు కూడా వున్నట్టున్నారు. చక్కగా కవితలు చెబుతారు.

**కార్యేషు దాసి... శయనేషు రంభ.**

అంటూ మాకు మా విధులు చెబుతారు. పురుషుని విధులు చెబుతూ కవిత అల్లలేదేం? 'స్త్రీ సహనశీలి, త్యాగశీలి' అంటారే గాని, స్త్రీ కూడా మనిషేనని చెప్పరు! కష్టాలన్నీ ఆవిడ నెత్తిన రుద్ది, అన్ని రకాల అవమానాలకు ఆమెను గురిచేసి, చివరికి 'త్యాగ శీలివమ్మా, అనురాగశీలివమ్మా' అంటారు. ఆమెకు దేవత్వాన్నే ఆపాదిస్తారు! ఏం న్యాయమండి ఇది?!

'భర్తకు ద్రోహం చేశాన'ని అకారణంగా నాపై నింద మోపుతున్నారు! ఆయన చేసినవి మీకు తెలిసినా ఊరు కుంటారు! ఆయనమీద నాకు భక్తి కాదు కదా ప్రేమ, గౌరవం కూడా లేవంటారు? ఎలా కలుగుతుందండి నాకు ఆయన మీద ప్రేమ! రోజూ జూదమాడి, తాగి వస్తున్నారనా ఆయన మీద నాకు ప్రేమ? శృంగారం మితిమీరితే పెట్టే వాతలకు, తన్నే తన్నులకు కదండి ఆయన మీద నాకు ప్రేమ?! వంటమనిషి, పని మనిషి, కాపలా మనిషి కాకుండా కవులు చెప్పే ఆలి... విధులు... అదేనండి **కార్యేషు దాసి... శయనేషు రంభ** నిర్వహించినందుకు ఆయన పెట్టే కూడు, బట్టలకు కదండి ఆయనమీద ప్రేమ? ఆ అరుంధతి, శ్యామల వాళ్ళ ఇళ్ళల్లో పడుకున్న రాత్రిళ్ళు, నన్ను 'స్పేర్' చేసినందుకు కదండి ప్రేమ?!... ఎలా కలుగు తుందండి ప్రేమ?! ఆయనకు నామీద ప్రేమ లేకపోతే లేకపోయె, కనీసం నన్ను మనిషిగానైనా చూడవచ్చు కదా! మీరంటారూ పెళ్ళయింది, కష్టమో నష్టమో కలిసే వుండాలి. పుట్టింట్లో కూడా నాకు ఆశ్రయ ముండదు! కాబట్టి మొదట్లో నేనూ అలాగే అను కున్నాను!

కన్నెగా వున్నప్పుడు కన్న కలల సౌధం బూడిదగా మారిపోగా కన్నీళ్ళు పెట్టుకునేదాన్ని. రోజులు అలా వెళ్ళబుచ్చేదాన్ని!

అప్పట్లో వచ్చాడు చక్రపాణి, మా పక్కవాటా లోకి. మొదట్లో నాకు అతని గురించి ఏమీ తెలీదు. నా పరిస్థితి అంతా అతను గమనిస్తూనే వున్నాడు. అతనే నాకు చేరువయ్యాడు. మొదట్లో నేను జంకాను. అతని పట్ల ప్రేమ నా హృదయంలో అంకురార్పణ జరిగిన నాడు నేను చాలా భయపడ్డాను! ఆత్మహత్య చేసుకోవా లని కూడా అనుకున్నాను. ఏదో ఘోరమైన పాపం జరిగిన భావన! మీనుంచేనండి అది నాలో వచ్చింది. ఉగ్గుపాలతోనే అలాంటివి పట్టారుగా! కాని చక్రపాణే నాకు ప్రేమంటే ఏమిటో తెలిసేలా చేశాడు. నన్ను తప్పు దోవ పట్టించాడంటారు మీరు! కాదు, నాకు నూత్న జీవనం ప్రసాదించా డంటాను నేను! ఒకరోజు అతని కౌగిట్లో నేను కరిగిపోతూ వుండగా వారు వచ్చారు! ఆ తర్వాత ఒక యుద్ధమే జరిగిందనుకోండి! 'భారతీ! నీ బట్టలు సర్దుకో' అన్నాడు చక్రపాణి!......

ప్రస్తుతం నేనూ, చక్రపాణి కలిసే వుంటున్నాము. మాకు పెళ్ళి కాలేదు. నేను మీ 'నియమాలను' అతిక్రమించానేమో గాని, వాటిని తప్పు పట్టడం లేదు. అసలు తెలీక అడుగుతాను! పెళ్ళంటే ఏమిటండి? నాకైతే నా వారితో జరిగింది పెళ్ళి అనిపించడం లేదు. అదో పీడకలగా మరిచిపోవాలనుకుంటున్నాను కూడా. మీ దృష్టిలో చక్రపాణితో నా పెళ్ళి జరగలేదు. నాకు మాత్రం అలా అనిపించడం లేదండి! 'బట్టలు సర్దుకో భారతీ...' అంటున్నప్పుడు అవి వేదోక్త మంత్రాల్లా, నా భుజం చుట్టూ వేసిన అతని చేయి తాళిలా, మేం ఇంటి నుంచి బయటకు నడుస్తుంటే అవి సప్తపదుల్లా అనిపిం చింది. ఆ తర్వాత సమాజం కోసం 'పెళ్ళి' చేసుకోవా లనిపించలేదు మరి! ఇప్పుడు మేం సుఖంగా వున్నాం, అది చాలనిపిస్తోంది. మీరంటారూ, భర్తకు విడాకులిచ్చి, చక్రపాణిని చేసుకుని వుండొచ్చు కదా అని! నేను చేసింది అదేనండి! కాకపోతే మీ పద్ధతుల్లో జరగలేదు. అందుకే ఈ కళంకం నన్ను వీడట్లేదు.

నేను మిమ్మల్నిప్పుడు నిలబెట్టి మాట్లాడుతున్నది నా గురించి కాదండి! నాలాంటి ఆడపిల్లలు కోకొల్లలు. వారికి అన్యాయం జరగకుండా చూసుకొమ్మని మిమ్మల్ని వేడుకోవడం కోసం ఇదంతా!

'పెళ్ళి' విషయం మీద ఆలోచించమని మిమ్మల్ని నిలబెట్టి మరీ చెప్పడమిది!

ఇంత చెప్పినా నేను చేసింది తప్పేనంటారు మీరు! అలాగే కానివ్వండి! చెబుతున్నాను కదా నాకు నాగురించి కాదు చింత. నాకు నా చక్రపాణి వున్నాడు. చాలు. నేను ఆలోచించేది మిగతా వాళ్ళ గురించి!

మీరు వెళ్ళండి! ఏకాంత సమయంలో మీ కండిషన్డ్ మనసులను కాస్త వదులుచేసుకుని నేను చెప్పింది గుర్తు తెచ్చుకుని ఆలోచించండి. నేను కోరేది అదే! ఆలోచించండి! ఇక వెళ్ళిరండి!

# మారుమూల దేముడి గుళ్ళో రాముడి పెళ్ళి ....

ఇందిర, SUFFERN, NY



న్యూయార్కు మహానగర
పరిసర ప్రాంతాలలో
అప్ స్టేట్ న్యూయార్కులో
ఓ మారుమూల ప్రదేశంలో
చాలా మంది జనులు
గాడ్ నోస్ వేర్ అనుకునే
బూన్ డాక్స్ లాంటి
ఒక చోట నున్నదొక
చిన్న గుడి!
ఆ గుడి -
రాముడి గుడి
శ్రీరాముడి గుడి!
గుడి అంటే నిజంగా
గుడి కాదు —
ఎందుకంటారా?
ఆ గుడికి
పెద్ద రాజకీయవేత్తలెవరూ
బ్యాండు మేళ తాళాల
అట్టహాస ఆర్భాటాలలో
శంఖుస్థాపన
చేయలేదు!
చేతికెముకే లేని
ధర్మదాత లెవరూ
చిరకాలం తమ పేర్లు
శిలాక్షరాలలో
నిలుస్తాయనే ఆశలో
ఆ గుడి నిర్మాణానికి
విరివిగా
చందాలివ్వలేదు!
ప్రవాస భారతీయులపై
ప్రసన్నులైన కొందరు
ఖద్దరు బురఖా దారులు
కాషాయ టోగా దారులు
భారత దేశం నుండి
పంపగా వచ్చిన
ప్రముఖ శిల్పశిఖామణులెవరూ
తమ నిర్మాణ నైపుణ్యాలతో
ఆ గుడి
మండపాలు, ప్రాకారాలు
తీర్చిదిద్ద లేదు!
నలభై మైళ్ళ దూరంలో కూడా
త్రూవే లో
టోల్ బూత్స్ దగ్గర
ట్రాఫిక్ జామ్స్ రూపంలో
ఎదురైన
కష్టాన్నెదుర్కొంటున్న
టూరిస్ట్ భక్త బృందానికి
సందర్శన మాత్రంగా
భక్తి పారవశ్యం
కలుగ జేయగలిగే
మేలిమి బంగారు పూతల
గోపురాలూ
ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ నే
తలదన్నే
ధ్వజ స్తంభాలు
లేనే లేవు
ఆ గుడికి!
ప్రముఖ పీఠాధిపతులు
పురమాయించగా
నలభై ఎనిమిది గంటల్లో
వెళ్ళి రెండు రోజుల్లో
పవిత్రంగా, విశిష్టంగా
ప్రత్యేక పూజందుకొన్న
విగ్రహాలు
పూజారులెవరూ
బోయింగ్ విమానాల్లో
విమానాల్లో తెచ్చి
ఆ గుడిలో
ప్రాణ ప్రతిష్ఠ చేయలేదు!
అలనాడు
రామాయణం వ్రాసిన వాల్మీకి
అమెరికాలోనే పుట్టి వుంటే
రాముడు అరణ్యవాసం
అప్ స్టేట్ న్యూయార్కులోనే
చేసాడని ఘంటాపథంగా
రాసివుండేవాడు!
అటువంటి
అప్ స్టేట్ న్యూయార్కులో
ఐబిఎమ్, సీబాగైగీ, ఎవాన్
అమెరికన్ సైనమైడ్ వగైరా
కార్పొరేషన్ల ధర్మమా అని
వెలసిందొక చిన్న
ఇండియన్ కమ్యూనిటీ!
చుట్టుపక్కల
చాలా టౌన్షిప్పుల వాళ్ళు
న్యూయార్క్ సిటీ కమ్యూటర్ల
సౌకర్యార్థం
పోటీపడి మరీ
బస్ స్టాపుల దగ్గరా
ట్రైన్ స్టేషన్ల దగ్గరా
పార్కింగ్ లాట్లు
పేవ్ చేయడంతో
ఆ చిన్న కమ్యూనిటీ కాస్తా
కన్సిడరబుల్ సైజుకి
పెరిగి పోయింది!
ఆ ఏడాది
అమెరికా వాసుల
అదృష్టవశాన
శ్రీరామ నవమి
వీకెండున
సంభవించడమేమిటి
మాన్ హాటన్ లో
అమెరికా ఖండపు
తొలి ప్రవాస భారతీయులు
నిర్మించిన
రాముల వారి పెద్ద గుడిలో
శ్రీరామ కళ్యాణ మహోత్సవం
ఘనంగా చేయడానికి
సన్నాహాలు మొదలవడం ఏమిటి
వెస్ట్ కోస్ట్ దాకా వ్యాపించి వున్న
వేలకొలది రామభక్తులు
పుణ్యం పురుషార్థం
రెండు కలిసొస్తాయని
వాల్ స్ట్రీట్ కి దగ్గరలో
హోటల్ రిజర్వేషన్లతో సహా
ఆ వీకెండుకి
వెకేషన్ ప్లానింగులు
చేసేసుకున్నారు!
వారాని కైదురోజులూ
సిటీకెళ్ళే
కమ్యూటర్లు మాత్రం
రాముడి పెళ్ళైనా సరే
ఆ దేముణ్ణి
పుట్టించిన వాడొచ్చినా సరే
వీకెండులో కూడా
మాన్ హాటన్ కి
డ్రైవ్ చేయమని
స్ట్రైక్ డిక్లేర్ చేసేసారు!!
సమస్యలను
సృష్టించడమే కాదు
ఆ పరమాత్ముడు
పరిష్కారాలు కూడా
ప్రోగ్రామ్ చేసేస్తుంటాడు!!
ఆ ఇండియన్
కమ్యూనిటీలో
ఒక్కడు
అందరి తలల్లో
నాలుక లాంటి వారని
ప్రసిద్ధికెక్కిన
సర్వేశ్వర్రావు గారికో
ఆరు బెడ్రూముల
నాలుగు బాత్రూముల
పెద్ద కలోనియల్ హౌసుంది.
ఆ యింటికి
ఫేమిలీ రూములో
ఫైర్ ప్లేస్ లాంటి
అన్ని హంగులతోపాటు
అన్ ఫినిష్డ్ ఫుల్ బేస్మెంట్
మరియు
టూ అండ్ హాఫ్
కారు గారేజీలు
కూడా వున్నాయి
ఆ రావుగారు కూడా
ఆ కమ్యూటర్ క్లబ్ మెంబరే
అవడం ఏమిటి
"ఈ ఏడు శ్రీరామ నవమి
మాయింట్లో చేసుకుంటేనో..."
అని రావుగారనడం ఏమిటి -
రాముడికో చిన్న గుడి
రావు గారి గారేజ్ లోనే
తయారైందండి
అలా ఆ భగవత్సంకల్పం!
కాదంటారా???
"ఇదేం గుడి?
గారేజ్ గుడి?"
అన్నారూ—
ఆఁ.....
పేరులో ఏముంది లెండి
కావాలంటే మీరు
"రామభజన మందిరం"
అనుకోండి!
సమస్త భక్తజన పరిపాలకుడు
పాపమా వెర్రి రాముడు
వట్టి గారేజీ గుడికే
సంతుష్టుడై పోయాడు!
అదే వెంకన్నబాబు అయితే
ఎక్స్క్లూజివ్ నైబర్హుడ్
సెక్లూడెడ్
సెవెన్ హిల్స్
ప్రైవేట్ పాండ్
ఉంటేనే గానీ
ఎడం పాదం అయినా
పెట్టనని ఉండేవాడు!
చిన్నదో, పెద్దదో
గుడో, మందిరమో
ఏదైనా దేముడి పెళ్ళి అనుకున్నాక
సన్నాహాల సందడి
తప్పదుగా....
ఉత్సాహంగా ప్రజలందరూ
రాముడి పెళ్ళి
ప్రయత్నాల్లో పడ్డారు.
పెద్దలు కొందరు
పంతులు గారు వచ్చి
శాస్త్రవిధిని
సీతారాముల పెళ్ళి
చేస్తే బాగుంటుందని
పదభిప్రాయ
పడిపోయారు

(మిగతా పేజీలో)

దేముళ్ళు వరాలిచ్చినంత ఈజీగా
పూజార్లు వరాలివ్వరటగా
ఇంతకీ
ఆ చిన్న ఊరు పెద్దలకి
వస్తానని ప్రామిస్
చేసిన వాడయ్యుంటే
ఇటీవలనే
రిటైరయిన ముసలి
పంతులుగారి బదులు
ఇండియా నుండి
హెచ్ వన్ వీసాలో
ఇంపోర్టయిన మూలవ
పిల్ల పూజారి గారికి
న్యూయార్కు
మెట్రోపాలిటన్ ఏరియాలో
మదర్ ఇండియాకి వారసులం
ఇక్కడ ఇండియన్ కమ్యూనిటీకి
మూల విరాట్టులం
మరియు ఉత్సవ విగ్రహాలం
కూడా మేమే అనుకునే
చాలా గొప్ప
పెద్ద బుర్ర మీసాల
బడా ఆసాములు
మాన్ హాటన్ రాముడి గుడి
బోర్డ్ ఆఫ్ ట్రస్టీ మెంబర్లు
ఎప్పాయింట్ చేసిన
మానేజింగ్ కమిటీ నుండి
పర్మిషన్ గ్రాంట్ అవలేదు!!!
ఆ దేవాలయ నిర్వాహకులు
"ఈ ఏడు శ్రీరామనవమి
శనివారం నాడే వచ్చింది
పైగా ఈ ఏడు
అన్ని న్యూస్ పేపర్లలో
ఎనలిస్టు లందరూ
ఏక కంఠంతో
ఎప్పుడూ వచ్చే జనాలకి
డబుల్ వస్తారని
ఎస్టిమేట్ చేసేసారాయె;
మన స్టాఫ్‌లో
ఒక్కడు తక్కువైనా
తండోపతండాలుగా వచ్చే
క్రౌడ్ నెట్లా కంట్రోల్ చేయగలం
మేయర్లకి, సెనేటర్లకి
అందరు పొలిటీషియన్లకి
చెప్పేవుంచాం.
గొప్ప గొప్ప వాళ్ళొస్తున్నారు
అన్ని టీవీ స్టేషన్ల
న్యూస్ కేస్టర్లతో సహా
పోలీసు నిఘా వుంటుంది
పార్కింగ్ ఏర్పాట్లు కూడా చేసాం
ప్రాబ్లమ్స్ ఏవీ ఉండవు.

అందునా
మొన్ననేగా వచ్చాయి
సీతారాముల
పంచలోహాల
సరి క్రొత్త
ఉత్సవ విగ్రహాలు
అభిషేకాలు చేయాలి
నివేదనలు చేయాలి
శ్రీరామ కళ్యాణానికి
ఒక్క పూజారి తక్కువైనా
కుదరదు ...అబ్బాయిబా
అబ్బెబ్బే....
ఒల్లకాదు మీరెవరూ
వెళ్ళకూడదు ఎక్కడికీ
గుడి ప్రాకారం వదలి"
అని అన్నారట
జీవానమస్కి పట్టించిన
మీసాలను సవరిస్తున్న
చేతులు తిప్పుకుంటూనే!
వెనుకటికెవరో అన్నట్టు, తన
కోడీ, కుంపటీ లేకపోతే
లోకానికి తెల్లారడం
ఆగిపోదు కదా!
కళ్యాణమొస్తే ఆగదంటారు
అందునా
శ్రీరామ కళ్యాణం!
రావుగారి టూ కార్
గారేజీల్లోనుండి
వాల్వో కారుకి
వాలారే స్పేసువేగన్‌తోసహ
స్థానభ్రంశం కలిగింది
ఆరోజు
ఇంటిముందరి డ్రైవ్ వేమీదికి
- అండ్ హాఫ్ గారేజీలో
స్టఫ్ అంటూ వెనుకనున్న
టూల్ షెడ్‌లోకి కొంత
డెక్ క్రిందకు మిగిలినదీ
సర్దేరు
తలో చెయ్యీ వేసి
నాలుగెకరాల
వుడెడ్ లాటు
పర్ఫెక్ట్ ప్రైవేటు
పార్కింగులాటు
అయింది.
దేముడి పెళ్ళికి
అందరూ పెద్దలే.
పెళ్ళికైనా
మరో ఫంక్షన్ కైనా
పదిమందీ కలిసిననాడు
పాసిబుల్ అయ్యేది
పాట్‌లక్ డిన్నరే..

శంకలు
అడ్డంకులు లేక
రాగలిగిన వారే
వచ్చారు
తేగలిగిన వారే
తెచ్చారు
తేగలిగిన వేవో
రావుగారింట్లోదే
రాములవారి
పట్టాభిషేకం ఫోటో
రావుగారే
స్వహస్తాలతో
టూల్ టేబిల్ మీద
రెండు స్క్రూలేసి
బిగించారు
వారి అర్ధాంగి
అన్నపూర్ణమ్మ గారు
చూడ ముచ్చటగా నుండే
చిన్నదైనా
చక్కనైన
సీతారాముల
చందనం బొమ్మలు
కిచెన్ క్లాసెట్ లోని
పూజామండపం నుండి
భజన మందిరంలోకి
స్వయంగా
తరలించారు.
"భజన సంఘం కాదిది
భోజనప్రియ సంఘమిది"
అంటూ హేళన చేసినవాళ్ళ
ఏమీ లేకపోయినా
ఇంకా రావలసి వున్న
మిగిలిన వాళ్ళందరి కన్నా
ముందే వచ్చారు
అన్ని అరేంజిమెంట్లు
అయిపోయాక
కన్వీనియెంట్ టైములో—
వంచిన నడుమెత్తకుండా
పెళ్ళిపనులు
చేసేస్తున్న వారందరినీ
ఆహ్లాద పరచడం కోసం
ఇంతవరకూ
బాక్‌గ్రౌండ్ లో
వీనుల విందుగా
వినిపిస్తున్న
వీణా నాదాన్ని
నిలిపి
ఆహూతులందరూ
ఒక్కొక్కరుగా
విచ్చేస్తున్నారు
సూచించడానికి

స్టీరియో కూడా
"సీతారాముల కళ్యాణము
చూతము రారండి"
అనే పాట
ఎత్తుకుంది.
మిగిలిన పిన్నలు
పెద్దలు
అందరూ రాగానే
తెలుగు శుభ్రంగా
చదువ గలిగిన
సుబ్బారాయుడు గారు
ఆనాడు
పౌరోహిత్యం చేపట్టడంతో
సీతారామ కళ్యాణ
వైభవం
అక్కడి ప్రజలందరికీ
కేవలం వీడియో స్క్రీన్ మీదేగాక
ప్రత్యక్షంగా కనుగొనగాంచే
భాగ్యం కలిగింది.
ఎమ్.ఎల్. వసంతకుమారిలాగా
చాలా బాగా పాడుతుందని
పేరుబడ్డ లీలారమ్మగారు
"రామా కళ్యాణ వైభోగమే"
త్యాగరాజకీర్తన ఆలపించడం
మొదలు పెట్టారు.
ఆనందంగా అందరూ
తలలూపుతూ తాళం వేయడం
మొదలు పెట్టారు.
అలా జరిగిందండి ఆనాడు
ఆ...
మారుమూల దేముడి గుళ్ళో
రాముడి పెళ్ళి"!!

<u>ఒక చిన్న మాట</u>

ఈ కథ కేవలం
నా ఊహాజనితం మాత్రమే
న్యూయార్క్ మాన్ హాటన్ లాంటి
పెద్ద రాముడి గుడి
అప్ స్టేట్ న్యూయార్కులో
చిన్న రామభజన మందిరం
కథ కోసం సృష్టించడం
జరిగింది....... ఇందిర

<u>అంకితం</u>

"రాముడు" అని కొంతమంది చేత
పిలువబడే
అభ్యుదయ రచయిత్రి —
"కె. రామలక్ష్మి" గారికి
ఈ ——
"మారుమూల దేముడి గుళ్ళో
రాముడి పెళ్ళి"
అంకితం —— ఇందిర.

# గళ్ళ నుడికట్టు - 11

— బంగారు పరాజిని. Roslyn NY



ఆధారములు:

**అడ్డము**

1. హాస్యము
4. స్త్రీ
6 చిక్కటి ద్రవం. తలంటు
9. పునిస్త్రీ చిహ్నము
10. అడవుల రాణి
11. పశువుల గుంపు
13. కలగాపులగమైన చేదు పాదు.
14. బాణము
15. ముగ్గిన కాయ
16. రెండు పదలాలు (పూర్వప్రత్యయం)
18. ఇంట్లో లిష్ఠ, కోటలో —
20 ముని పేరు
21. ఉగాదిపచ్చడి పదార్థము
23. జలము
24. బిందు, కొంచెం మార్పు చెందింది.
26. కలగాపులగమైన వేటకుక్క
27. నాగరములో మధ్య లేదు
28 ఏనుగు
29. మధుర సంగీతం - సినిమాపాట
31. అబ్బాయిలలో కొంచెం మార్పు
32. మధ్య లేని మునగ
33 వృద్ధుడు
35. గజదకు సరళములు
36. తీపిపదార్థము
37. పట్టణము
39. భవంతి
40. సిగకుపనికొచ్చేవి
41. సందేహము
43. చంద్రుని పూట
44. శ్రీనివాసుడి దేవేరి.

**నిలువు.**

2. లేక లేక కలిగిన బిడ్డ
3. నారాయణి (ఒక పేరు)
4. కలగాపులగమైన పద్మం
5. హావభావములు
6. ఆజ్ఞ
7. తారుమారైపోయిన కోరిక
8. పన్ను
12. వరండా (పూర్వపు పేర్లు కలగాపులగమయ్యాయి)
13. కాలానుగుణము
17. మసాలదినుసు
19. సూర్యకాలములమైన దేవతా పుష్పము.
22. వేదుకలు
25. శివుని హస్తంలో వుండేది
27. దున్నే పరికరము
30. కృష్ణ, గోపికల ఆటలు
31. అద్దె
34. వర్షము
18. జనకమహారాజు పలిన దేశములో
38. తప్పిన క్రమము
39. మొకము
40. తలక్రిందులైన దేవుని సలిపేది
41. నాడు, తలక్రిందులయినది
42. రచయిత.

[ జవాబులు 29 వ పేజీలో)


# OUR COMPLIMENTS

# TO

# B & A SECURITIES CORPORATION

**...For a job well done...**

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor

An American Express Company

AMERICAN EXPRESS

Dama Venkaiah*

# ESTATE TAXES

## More about GRITS (Grantor Retained Interest Trusts)

( Articles on GRITS have been published earlier by the writer in these columns. Since readers showed interest by asking questions and importantance as Estate planning device is increasing, it is being presented again in a slightly simplified way)

Our problem today is not dying too soon but living too long. As our life expectancy increases, so do our concerns about having sufficient income to meet our retirement needs. We begin to worry more about inflation, the solvency of Social Security system, financial depwndency, paying basic expenses, and not having enough money to really enjoy retirement. Grantor Retained Interest Trusts (GRITS) are among the few remaining Estate planning tools.

When a GRIT is created, usually income-producing property is transferred to an irrevocable trust. The grantor can specify that he will receive all the income from the trust until designated term of years expires or until he dies,whichever comes first. The trust also could provide that if the grantor is living at the end of the term the trust property belongs to designated beneficiary suc as a child. If he dies during the trust term the property would be distributed to his estate as per his will. His will could create a qualified terminable interest property (QTIP) trust and his executor could include the GRIT property in that trust. QTIP provisions allow the income from the GRIT property to be paid to the grantor's spouse during her life time and at her death, the GRIT property could be distributed to the intended beneficiary.

Thus, the income from the GRIT property could be available to the grantor during the term of the trust or until he dies and to his spouse for her lifetime if he predeceases the term of the trust.

After the creation of the GRIT, two things can happen. The grantor can outlive the term of the trust or he can die before the term of the trust expires. If he outlives the term of the trust three important tax consequences follow:

First, the income the grantor receives during the term of the trust is taxable.
Second, the grantor removes the value of the GRIT property from his taxable estate.
Third, the grantor gets a bargain on his gift taxes. Since the IRS uses a much higher discount rate than today's economy requires, the gift is valued, for tax purposes at less than its market value.

As a result, by making his gifts through GRIT and using his unified tax credit, the grantor can transfer more than $2.5 million to his intended beneficiaries without handing the IRS any money. Without GRIT, he could only give away up to $600,000 without paying gift taxes. This means that the grantor can make more tax-free gifts for his tax-credit dollars than he can by making outright gifts to his beneficiaries.

When a grantor dies during the term of the trust and is survived by his spouse and his designated beneficiary, three important tax consequences follow:

First, the income the grantor receives from the trust during his lifetime is taxable.
Second,the gift tax consequences under such circumstances are the same as when the grantor outlives the term of the trust.
Third, the value of the trust property is included in the gross estate of the grantor for federal estate tax purposes. However, with a properly drawn will containing a QTIP trust, the executor of the estate can qualify the GRIT property for the marital deduction. This will eliminate taxation of the GRIT property in the grantors estate and subject the property to the taxation in the estate of the spouse.

Those contemplating GRITS need to have sufficient LIFE INSURANCE to provide the funds necessary to pay estate taxes. After the enactment of the 1987 Revenue Act Life Insurance became more important than ever for funding the few remaining effective estate planning vehicles. Watch for an article on insuring GRITS.

*Tax, Insurance & Pension Consultant

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

**OPEN SEVEN DAYS A WEEK**
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

Century 21

REALTOR® MLS

**ANN CAIAZZO REALTY, INC.**
1525 HIGHWAY 1 SOUTH
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

* Buying a home
* Selling a home
* Commercial and Investment Property
* Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

# Krishna M. Vempaty

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS (PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

(201) 821-0873

Located at:
1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

# దీపావళి కార్యక్రమ సమీక్ష

నవంబరు 12 వ తేదీన జరిగిన తెలుగు కళా సమితి దీపావళి వేడుకలు ఈ సంవత్సరం ఆనంద తారావళిగా గుర్తుంటాయి. శ్రీమతి ఉషా రఘురామ్ సాంతటారి ప్రార్థనా గీతంతో ప్రారంభమైన కార్యక్రమం చిన్నారి పాపల వివిధ నృత్య కేళిలో రక్తి కట్టింది. మొదట ఉప్పలక్ష్మి ప్రదర్శనలో వివసొంపైన శ్లోకాలలో సంగీత భరితమై ఉండాం హరివిల్లులవలె నర్తించిన చిరంజీవులు జయా బాలు, భారతీ ప్రియదర్శిని చిమ్మిరి, శశికళ దయానిధి, శశికళ దయానిధి, ఆరతి రామానంద్, ఉత్తన తంబి అభినందనీయులు. వారిని ఎంపిక చేసి శిక్షణ ఇచ్చిన శ్రీమతి సావిత్రి రామానంద్ సర్వదా గౌరవార్హులు.

కుమారి విజయప్రవీణ పరుచూరి తిల్లానా నృత్యం మనోజ్ఞంగా ఉన్నది. భామాకలాపం (కోలాటం) జరిపిన చిరంజీవులు రాధిక ఉక్కపెద్ది, లతా బత్తిం, రమ్య కస్తూరి, శైలత కింతల, క్రిస్టీనా మెకడోనా, క్లైర్ మెకడోనా ఎంతో ముద్దుగా ఉన్నారు. ఈ నృత్యం వీరి వయస్సుకు మించినదే అయినా బాగా రక్తి కట్టించి మన్ననపొందారు. ఈ నృత్యాలలో మూడు దీపాలతో నృత్యం చేయించి వారిని ఇబ్బంది పాలు చేయకుండా Battery Lamps పెట్టి సహజత్వాన్ని తెచ్చినందుకు శ్రీమతి ఇందిరా మెకడోనా వనితకులు ఎంతో అభినందనీయులు.

కార్యక్రమానికి వన్నె పెంచిన సంగీత కీర్తనా కార్యక్రమంలో పాల్గొన్న జయబాలు, భారతీ ప్రియదర్శిని చిమ్మిరి, శశికళ దయానిధి, శశికళా దయానిధి, మీరా రాఘవన్, ఆరతి రమానంద్ చాలా చక్కగా పాడారు. మృదంగంపై గోపాల్ నంబియార్, నిర్దేశకులు సావిత్రి రమానంద్ అభినందనీయులు.

నిత్య జీవన సంగ్రామంలో అలసిపోతున్న మన గుండెకు కొత్త ఊపిరి పోసింది "గుండెలు మార్చబడును" నాటిక. అలవాటు లేని ఆపోసన ఉన్నట్లు ఏదో చెయ్యబోయి ఏదో చేసినట్లు వివేకం వెర్రితలలు వేసినట్లు శాస్త్ర విజ్ఞానం ఎలా దుష్ప్రవృత్తి పాలు అయి విపరీత పరిణామాలకు దారితీస్తుందో తెలిపే మంచి ప్రయత్నం. శ్రీ జంధ్యాల గారి దర్శకత్వ ప్రతిఫలం, ప్రతిష్ఠ నటవర్గం సొంతం అయింది. కీర్తి ప్రతిష్ఠలు, ఉనికి భవం పండితులు శ్రీ ఉప్పాజోస్యుల సత్యనారాయణ గారు, శ్రీ యర్రగుంట్ల రఘునాథరావు గారి మధ్యన నిలబడి శ్రేయుతులు రావినూతుల రమణారావు, లోగానాథ్, బుర్రా నాగేంద్రుడు, మురుకుట్ల రాజగోపాల్, లాడికొండ శివకుమార శర్మ గారలు రమ్యంగా రక్తి కట్టించారు. సందర్భోచితంగా శ్రీ బాలిగారి సంగీతం చక్కగా ఉంది.

నవరసాల్లో హాస్యాన్ని పండించడం - నవ్వినంత సులభం కాదు. నాటకాన్ని రక్తికట్టించడం ఒక ప్రసవవేదనలాంటి చర్య. వేదన ఆమెది. ఆనందం మనది అయినట్లు - తెరవెనుక శ్రమ, దీక్ష, కృషి సమపాళ్లలో కలిపి వడ్డించే పిండివంట ఇది. ఈ వంట కాస్త రుచి చూసిన ఆబాలగోపాలం ఆనంద పారవశ్యులయ్యారు. ఈ రుచినే మళ్లీ మళ్లీ కావాలని కోరుతున్నారు. ఏటేట వంటకం ఎంత రుచిగా ఉన్నా - కూర్చునేందుకు పీట - వడ్డించేవిస్తరి లేకపోతే ఎలా? ఈ సంవత్సరం కార్యక్రమాన్ని రూపొందించిన సహకార కార్యవర్గ సభ్యులు అందర్నీ ప్రత్యేకంగా అభినందించాలి. తెలుగు బజారు నిర్వహించి కొత్తదనాన్ని ప్రవేశపెట్టారు. బహుమతులనందించిన కమలా ఎంటర్‌ప్రైజెస్, లక్ష్మీ ఫ్యాషన్స్ వారికి అభినందనలు. రకరకాల రుచుల లోటు లేకుండా వడ్డించిన మహిళా మండలికి మరీమరీ అభినందనలు. కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించిన యర్రగుంట్ల శ్రీలత, వందన సమర్పణ గావించిన మహేష్ సలాది, బహుమతి ప్రదానం గావించిన శ్రీమతి వేమూరి చందా పదిరకునాథం గార్లు అభినందనీయులు.

— ఈశ్వర వేణుగోపాల్ - న్యూబ్రన్స్‌విక్, న్యూజెర్సీ


I A T A

**With Best Compliments From**

"For a fare deal ........" dial

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..............

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**

307 East 44th. Street Suite 514

New York, N.Y. 10017

All domestic and International Travel.

Prompt and Excellent Service.

Competative Air Travel Fares.

For more information please call:-

Mr.VIVIAN

Chairman

Tel : 212-573-9016

212-370-9392

Telex : (ITT) 4941370

(answer back) SKYLINE

# ఆ ఒక్కటీ చెప్పకు

## జి.వి.రమణి



చారిగారు తన విరిగిన కుర్చీకాలు బాగు చేయించమని మేనేజరు గారికి చెప్పడం అది ఇరవై నాలుగోసారి.

"ఈ రోజు 'కార్పెంటర్'కి ఫోన్ చేసి పిలిపిస్తాను. ఎలాగో సర్దుకోండి!" కర్ర విరక్కుండా, పాము చావకుండా వుండే పద్ధతిలో ఇరవై నాలుగోసారి మేనేజర్‌గారు అతి మర్యాదపూర్వకమైన గొంతుతో ఎప్పటిలాగే మళ్ళీ చెప్పారు.

చిరాకేస్తే మేనేజరు కుర్చీనే ఎత్తుకొచ్చి తన టేబుల్ దగ్గర వేసుకోగల ఘటికులే చారిగారు. మరెందుకో అలాంటి ప్రయత్నమేదీ ఆయనింత వరకూ వెయ్యలేదు.

బ్యూరోక్రటిక్ వ్యవస్థలో తగిన సిబ్బందిలేని ఆఫీసులూ, వున్న సిబ్బందికి తగిన ఫర్నిచర్ లేక విరిగిన కుర్చీలూ, పుచ్చిన టేబుళ్ళూ వుండడం మామూలే. అయితే అలాంటి కుర్చీల్లో చారిగారిలాంటి వాళ్ళు కూర్చోవడమే ఇలాంటి కథలకు ఆలంబన!

"ఏం మేష్టారూ ఎంతవరకూ వచ్చింది మీ కుర్చీ రిపేరు" మేనేజర్ రూంలోంచి చారిగారు రాగానే అడిగాడు పక్కసీటు పరమేశం.

"షరా మామూలే"

"నాకు తెలియక అడుగుతాను. మీరీ బ్రాంచిలో సీనియర్‌మోస్ట్ కదా, ఈ కుర్చీ మరెవరికో వేయించి, మంచి కుర్చీ మీరు వేయించుకోవచ్చు కదా!"

"అది తప్పు నాయనా పరమేశం. ఇక్కడ పనిచేసే మనందరం ఒక్కటే. సీనియర్లైనా, జూనియర్లైనా గుమాస్తా గుమస్తానే! మనలో మనం ఇలాంటివి చేసుకోవడం తప్పు. దేన్ని ఏ పద్ధతిలో సాధించాలో ఆ పద్ధతిలోనే దాన్ని సాధించాలి."

ఏ విషయాన్నైనా ఇలా సమంజసంగా వాదిస్తారు గనకనే ఎవరూ ఆయన్ని డైరెక్టుగా తప్పు పట్టలేరు. అంతెందుకు మేనేజర్‌గారే అనేకసార్లు తను సాధించలేనివేమైనా వుంటే చారిగారి సాయం తీసుకోవడం కద్దు. దీనికి ఉదాహరణగా చెప్పడానికి ఓ సంఘటన ఆ రోజే జరిగింది-

స్టేషనరీ రూము చాలాకాలంగా సర్దకపోవడం చేత చాలా చిందరవందరగా వుంది. అంచేత దాన్ని సర్దమని హెడ్ ప్యూన్ సోమన్నని పిలిచి చెప్పారు మేనేజర్.

"నా ఒక్కడివల్ల ఆ పని కాదండీ, ఎంచేతంటే అక్కడి షెల్ఫ్‌లు, అరలూ చాలా ఎత్తుగా వున్నాయి. మరో ప్యూన్ని నాకు తోడుగా ఇస్తే సర్దుతాను" అన్నాడు సోమన్న.

మేనేజరు ప్రక్కనే వున్న రాముల్ని పిలిచి ఆ సంగతే చెప్పారు. రాములుకీ సోమన్నకీ పడదు. సాయం వెయ్యమంటున్నది సోమన్నకి గనుక, "నాకు వీలు కాదు సార్, నేను రెగ్యులర్‌గా చేసే పనే చాలా వుంది" అన్నాడు రాములు.

మేనేజర్‌గారికి కోపం వచ్చింది. అయితే ఎప్పుడూ ఇలాంటి విషయాల్లో తొందరపడి మెమోలూ, ఛార్జిషీట్లు లాంటి వాటి జోలికి పోరు. అది యూనియన్ల దాకా వెళ్ళి పెద్ద పెద్ద గొడవలౌతాయేమోనని ఆయన భయం.

నయానా భయానా చాలాసేపు చెప్పి చూసేరు రాములుకి. లాభం లేకపోయింది. వేరే ప్యూన్‌లకి చెబ్దామంటే, అందరూ తలా ఓ పనిమీద బిజీగా వున్నారు. చివరికి చారిగారే దిక్కయి, ఆయనను చెప్పి చూడమని కోరారు.

చారిగారందుకున్నారు. "చూడు నాయనా రాములూ, మేనేజర్ లాంటి వారు అడిగినప్పుడు ఎదురు చెప్పడం తప్పు. అసలు ఎవరు ఏది అడిగినా ఎదురు చెప్పడం తప్పే. నీకు వంద కష్టాలుండొచ్చు- అది వేరే సంగతి. సోమన్నకూ నీకూ పడకపోయినా, ఇది ఆఫీసు కనుక కలసి పని చెయ్యవలసిందే. నీ ఇష్టం వచ్చినట్లు సమాధానం చెప్పకూడదు..."

చారిగారి వాక్ప్రవాహానికి మేనేజర్ ముగ్ధులయి వింటున్నారు. 'ఎంతయినా ఎదుటివారిని 'కన్విన్స్' చెయ్యడంలో గొప్పవాడు చారి' అనుకున్నారు.

... కొనసాగిస్తూ వున్నారు "...అంచాత ...నే చెప్పగానే..." ఒక్క క్షణం

---

కథ | తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) 1988 ఉగాది కథల పోటీలో

సాధారణ ప్రచురణకి ఎన్నికైన కథ

# దేవుడు కొడతాడు

## బోడపాటి రమేష్

శ్రీకాంత్ ఇంటికి వచ్చేసరికి గుమ్మంలోనే అతని రెండేళ్ళ కొడుకు 'నాన్నా' అంటూ ఎదురయ్యాడు.

ఆఫీసు నుండి ఇంటికి వస్తూనే గడపలో ఎదురయ్యే కొడుకుని ఎత్తుకుని ముద్దాడుతూ ఇంట్లోకి వెళ్ళటం శ్రీకాంత్ ఇటీవల దినచర్యల్లో ఒక భాగంగా అవుతున్నది.

హరీష్‌ని ఎత్తుకో బోయిన అతను, కొడుకు బట్టలు మురికిగా కనబడటంతో "ఏమిటి రమా! ఈ పూట స్నానం చేయించలేదా" అని భార్యను అడుగుతూ ఇంట్లోకి అడుగు పెట్టాడు.

"రాగానే మొదలు పెట్టారు. మీ అబ్బాయి ఉన్న చోట ఉంటాడా. మీ రొచ్చే ముందే స్నానం చేయించి బట్టలు మార్చాను"

"ఏరా నాన్నా! అమ్మ చెప్పింది నిజమేనా" అన్నాడు కొడుకును ఎత్తుకుంటూ.

"బొబ్బి పోసుకుని ఆడుకోటాని కెళ్ళాను" అన్నాడు హరీష్ తండ్రి షర్టు జేబులు తడుముతూ.

"తప్పు నాన్నా. నాన్నగారి జేబులో ఏముండవు." అన్నది రమ కంగారుగ కొడుకును భర్త దగ్గర నుంచి లాగేస్తూ.

ఎందుకనంటే అతని జేబులో ఒకటి అరా సిగరెట్లు ఉంటాయి. ఇకనైనా మీ అలవాటు మానండి అని

# గళ్ళనుడికట్టు - 11 (జవాబులు)



ఆఒక్కటీ చెప్పకు - ముగింపు.

ఆగి అన్నారు ''చెయ్యకు''- ఆయన ఈ మాటలనగానే బ్రాంచిలో అందరూ ఓసారి ఘొల్లున నవ్వి ఆయనవైపు దృష్టి సారించారు, ఆయన మేనేజర్‌కేదో 'జోల్ట్' ఇవ్వబోతున్నట్లు గ్రహించి.

చారిగారి వాక్ప్రవాహం తిరిగి వేగం పుంజుకుంది. ''బ్యూరోక్రసీలోని ఈ గొప్ప సిద్ధాంతాన్ని నాకు మన మేనేజర్‌గారే నేర్పేరు; చెయ్యకపోయినా వంద విషయాలు చెప్పుకానీ 'చెయ్యను' అని ఆ ఒక్కటే మాత్రం చెప్పకు...'' మేనేజర్‌గారికేదో అనుమానం వచ్చి అక్కడినుంచీ తన ఛాంబర్‌వైపు వెళ్ళడానికి ఆయత్తమవసాగారు. అయినా చారిగారు ఆపలేదు. చివరి మాట అనేశారు ''లేకపోతే విరిగిన కుర్చీ బాగు చేయించమని ఇరవై నాలుగుసార్లు అడిగినా ఒక్కసారన్నా 'చేయించను' అని చెప్పలేదు.''

అడుగుల వేగం పెంచి వడిగా వెళ్ళబోయి దారిలో వున్న పుచ్చిన చిన్న బల్లనొకదాన్ని గుద్దుకుని కిందపడ్డారు మేనేజరు. ఆయనకు సాయంపట్టడానికి చారిగారు కుర్చీలోంచి లేచి, అది బెసగడంతో తనూ కిందపడ్డారు. అయినా తమాయించుకుని లేచివెళ్ళి మేనేజర్‌కి సాయంపట్టి ఛాంబర్‌లో దింపివచ్చారు.

తర్వాత చారిగారి కుర్చీ వెంటనే బాగుపడింది. అయితే స్టేషనరీ రూము సర్దబడిందో లేదోనన్న ఒక్కటీ మీకు చెప్పకపోయినా ఫరవాలేదని సూత్రం భావిస్తున్నాను.

## రంగుల జల్లులు

నల్లటి నేలను చీల్చుకుని,—
ఆకుపచ్చని నిచ్చెనపై—
గోధుమ రంగు కుర్చీ వేసుకుని
కూర్చున్న గింజ—
నీకు—
ప్రాణం దానం చేస్తానంటోంది
మిత్రమా! అభ్యంతరమా!!!!!

— కళాశాస్త్రి

## మనసు - మమత

కదిలే కాలం నీ చూపు
ఎగిరే పావురం నీ సొగసు!
చక్కని చందమామ నీ ముఖం,
అందని ఆకాశం నీ అందం!
వీటన్నిటిని మించినది
నీ హృదయం !!
అందుకె,
ఆశగా, ఆర్తిగా,
జీవిస్తున్నా నాపై చూపించే
ప్రేమకై!
ఎదురుచూస్తున్నా నీవు కురిపించే
మమతకై!!

—'స్వప్న'


PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:
**DIGITAL SYSTEM**
PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

ASK FOR BELANI
**R.K. VIDEO DUB, INC.**
60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.




ASK FOR LILU SAM AND RAJ (718) 803-1013
WE DO VIDEO COVERAGE OF WEDDINGS
$35 — 1/2 Hour (min. 3 Hrs.)

**SPECIAL OFFER**
**GET $5 OFF**
Regular Price of $39.95 per tape up to 3 hours
WITH THIS COUPON
(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)
EXTRA COPY $15 ONLY






• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

విజయదశమినాడు సంధ్యవేళ విజయవాడలోని ఇంద్రకీలాద్రి పర్వతంమీద వెలసిన కనకదుర్గగుడి రంగురంగుల విద్యుద్దీప మాలికలతో ధగద్ధగాయమానంగా వెలిగిపోతోంది.

# ఉచ్చు

కె ఫైన్ షేక్ మౌలాలీ

నాలుగు పదులు నిండి డబ్బు, చదువు, హోదా అన్నీ వుండి సంస్కారం లోపించిన కనకారావు అలవాటు ప్రకారం గుడి ప్రాంగణానికి కాస్త ముందుగానే చేరుకొని, కారును ఇంటికి పంపించేశాడు.

దుర్గాదేవి తొమ్మిది అవతారాలను స్తుతించేవారు, ప్రతి మెట్టును పసుపు కుంకుమలతో అర్చిస్తూ ఎక్కేవారు, వివిధ తాపశమనానికి మొక్కుకునేవారు... ఆదిగాగల భక్తులతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది.

వచ్చేవారు వస్తుంటే అమ్మవారిని అర్చించి వెళ్ళేవారు వెళుతున్నారు. కొందరు ప్రక్కనగల ఆంజనేయస్వామిని, గణపతి, కుమారస్వామి, నవదుర్గలు, మల్లికార్జునుని సేవించి రెండోవైపు మెట్లు దిగుతున్నారు. కాని రద్దీ తగ్గలేదు. దేవస్థానం ఉద్యోగులు, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినా జనంతో కోవెల పరిసరమంతా కిటకిటలాడుతున్నది.

ఆరోజు అమ్మవారి విశేష అలంకరణ భక్తుల్ని మరింతగా ఆకర్షించింది. కనుక క్యూ ముందుకు నడవటం లేదు.

కొబ్బరికాయ, పండ్లు, పూలతోనిండిన బుట్టను చేతుల్లో పెట్టుకొని తగిన సమయం కోసం వేచియున్న కనకారావు మెల్లగా క్యూలో పదహారు, పదిహేడు సంవత్సరాల నవనవలాడే అమ్మాయిల మధ్య చోటు సంపాయించగలిగాడు.

ఇంకిపోయిన నదికి ఒక్కసారిగా వరద వచ్చి పొంగినట్లు, శరీరమంతా విద్యుత్తు ప్రవహించినట్లు ఆనంద పరవశుడవుతున్నాడు.

తన్నెవరో ముందుకు తోసినట్లు కొన్నిసార్లు, వెనక్కునెట్టినట్లు మరికొన్నిసార్లు నటించి వారి ఉన్నత అవయవాలు తన శరీరానికి తగిలేట్లు చూసుకుంటున్నాడు.

బిత్తరపోయిన ఆ అమ్మాయిలు కనకారావు ముఖంలోకి చూశారు. 'భక్తి తన్మయత్వంలో తూగుతున్నాడా!' అనిపించింది చేతులు జోడించి, కనురెప్పలు మూసుకున్న అతని అభినయ ముద్ర. అతనికి తెలియనట్లుగానే మోచేతులతో వెనుక నున్నవారి అవయవ పొందికను మెల్ల మెల్లగ తాకుతున్నాడు.

ఆ అమాయక కన్యకామణులు కొంతకాలం సహించారు. కాని కనకారావు అభినయం మరికొంత ఎక్కువయింది. వారు విసుక్కున్నారు. అయినా లాభంలేకపోయింది.

గుడి చివరి మలుపు వచ్చింది. రద్దీ మరికొంత ఎక్కువయి తొక్కిసలాట మొదలయింది. సన్నగా చినుకులు కూడా పడసాగాయి. కనకారావు నాలుగు గోవుల మధ్య ఆబోతులాగా ఫీలవుతున్నాడు. శరీరమంతా మత్తెక్కింది. 'ప్రతిరోజూ విజయదశమి అయితే ఎంత బావుణ్ణు!' అనుకున్నాడు.

అమ్మవారి సన్నిధి వచ్చింది. కాని కనకారావు మరో ప్రపంచంలో వున్నాడు. దానిని భక్తి తత్పరతగా భావించిన అర్చకులు పూజా సామగ్రి అందుకొని, బుట్టలో కాస్త ప్రసాదం పడేసి కనకారావును ముందుకునెట్టారు.

కొండ దిగిన కనకారావు తన జన్మ సార్థకమయినంతగా సంతోషించాడు. ఇదివరకు చాలాసార్లు ఇలాంటి అనుభవం కలిగింది. కాని ఈరోజు సంఘటన ముందు అవన్నీ బలాదూర్ అనుకున్నాడు.

ఆటోలో ఇంటి ముందు దిగిన కనకారావు డబ్బులిద్దామని జేబులో చెయ్యి పెట్టాడు. పర్సు లేదు.

షాక్‌నుండి తేరుకోకముందే లోపలనుండి వచ్చిన భార్య బుట్ట అందుకొని "ఏమిటండీ అలా వున్నారు! అరే చేతికున్న మన పెళ్ళినాటి వజ్రపుటుంగరం ఏమయింది? అయ్యో! అది ప్లాటినంది కదండీ!" కంగారుగా అంది.

కనకారావుకు నోరు పెగల్లేద. కళ్ళు చీకట్లు కమ్మాయి. వరద ఎక్కువయి కూలిన వంతెనలా మెట్ల మీదే కూలబడ్డాడు.

నాలుగు రోజుల తర్వాత కనకారావుకు నాట్-పెయిడ్ కవరు వచ్చింది. చించి చదివాడు–

"లోకం నువ్వనుకున్నంత తెలివితక్కువది కాదు. మా ఉచ్చులో బాగా పడ్డావు. మా నలుగురికి తలా పాతికవేలు ముట్టాయి! థ్యాంక్స్!!"

JOIN TFAS FOR EN-LIGHT-EN-MENT & ENJOY-MENT OF TELUGU JYOTHI !


CHAND PALACE

FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES

Prepared With Mild, Medium Or Hot Spices

Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

539-7433

79 Washington Street, Morristown

(Route 24 West)

Enjoy Our Special Buffet Lunch Wednesday & Friday

[redacted]

BRING YOUR OWN WINE

| | | |
|---|---|---|
| $6.00 OFF | $3.00 OFF | $3.00 OFF |
| ANY DINNER CHECK For 2 Or More People | ANY LUNCHEON CHECK ($10.00 And Up) Excluding Buffet | ANY TAKE-OUT ORDER ($10.00 And Up) |
| With Coupon - Limit 1 Per Table | With Coupon - Limit 1 Per Table | With Coupon - Limit 1 Per Table |
| Not To Be Combined With Any Other Offers | Not To Be Combined With Any Other Offers | Not To Be Combined With Any Other Offers |
| Expires 1988 | Expires 1988 | Expires 1988 |

అల్లుడుగారు వంటగకొస్తే పాపం కనీసం అద్దంలో ముఖం చూసుకోడానికి కూడా తీరిక దొరకని "తెలుగు అత్తగార్ల"కో "ఇంగ్లీష్ అత్తగారి" కథ —

ఆ రోజే షర్లీ కూతురు ట్రేసీ తను పెళ్ళి చేసుకోబోయే బాయ్ ఫ్రెండ్ స్టీవ్‌ను ఇంటికి తీసుకొచ్చి తన తలిదండ్రులకు పరిచయం చేస్తానన్నరోజు. రాత్రి డిన్నర్ కి పిలిచా రతడిని.

ఆ రోజంతా ఉదయం నుండీ ఒకటే హడావుడి పడిపోతూంది షర్లీ. ఇల్లంతా క్లీన్ చేసి. నీట్‌గా సర్ది. వాజ్‌లోకి ఫ్రెష్ పూలు పెడదామని గార్డెన్‌లోకి వెళ్తే చెట్ల నిండుగా పూసిన పూలు కోయాలనిపించలేదు. వెంటనే భర్త ఆఫీసుకు ఫోన్ చేసి త్వరగా రమ్మని. వస్తూ దారిలో తాజా పూలు కొనుక్కు రమ్మని పురమాయించి ఆ రోజు కోసం తనేం డ్రెస్ వేసుకోవాలా అని వార్డ్‌రోబ్ అంతా వెతికి చివరికి డీప్ పింక్ డ్రెస్ తనకు సూటవుతుందా? అను కుంటూ నిలువుటద్దంలో చూసుకొంటున్న షర్లీకి చటుక్కున- ఎన్నాట్నుంచో కొనాలను కుని టైమ్‌లేక ఈ రోజైనా తీరిక చేసుకుని కొనాలనుకున్న అతి ముఖ్యమైన వస్తువు- గుర్తొచ్చి టైమ్ చూసుకుంది— నాలుగవు తూంది. షాపులు మూసెయ్యడానికింకో గంట టైముంది.

షాపింగ్ ముగించుకుని వచ్చి అన్నీ సరిగా వున్నాయని చూసుకుని, తన అలం కరణ ముగించుకుని చివరిసారిగా ఫైనల్ టచెస్ కోసం అద్దంలో చూసుకుంది. పింక్ కలర్ డ్రెస్‌లో తనకు తనే అందంగా అనిపించింది. నీలిరంగు కళ్ళు బంగారు రంగు ఉంగరాల జుట్టుతో పోటీపడ్తున్నాయి అందంలో.

అప్పుడే ఆఫీసునుండి వచ్చిన ఆమె భర్త ఆమెను అప్పుడే క్రొత్తగా చూస్తు న్నట్లుగా నిలబడిపోయాడు. అతడిఆశ్చర్యం గమనించి అడిగిందామె "హౌ డు ఐ లుక్" అంటూ. "మార్వలెస్. మోస్ట్‌బ్యూటిఫుల్" అన్నాడతను ఆశ్చర్యంలోంచి తేరుకుని.

ట్రేసీ తన బాయ్‌ఫ్రెండ్ స్టీవ్‌ను పరి

# ఇంగ్లీష్ అత్తగారు



—మాచర్లశోభ!

చయం చేయగానే కాబోయే అల్లుడు గారికి షేక్‌హాండ్ ఇస్తూ. "నైస్ టు మీట్ యు" అంది షర్లీ. స్టీవ్ మాత్రం షర్లీనే మెచ్చు కోలుగా చూస్తూ ట్రేసీతో అన్నాడు. "యువర్ మమ్ ఈజ్ యంగ్ అండ్ బ్యూటిఫుల్" అని.

స్టీవ్‌తో పరిచయం. డిన్నర్ ఆనందంగా ముగిశాయి. షర్లీ వంట ఎంతగానో మెచ్చు కున్నాడు స్టీవ్. ఆమె అందాన్ని కూడా చాలా సార్లు పొగిడాడతను. ముఖ్యంగా ఆమె తల కట్టు. జుట్టు రంగు. స్టయిల్ చాలా బాగు న్నాయన్నాడు. ఇంకో పదేళ్ళు ముందు పుట్టి ఉంటే షర్లీనే పెళ్ళిచేసుకునే వాడినని ట్రేసీతో జోక్ కూడా చేశాడతను. చివరిగా వీడ్కోలు తీసుకుంటూ అంత అందమైన అత్తగారికోసమైనా తను ట్రేసీనే పెళ్ళి చేసుకుంటానని చెప్పాడు.

ట్రేసీ కూడా వెళ్ళిందతడితో సినిమా కని. వాళ్ళు వెళ్ళగానే ప్రొద్దుట్నుంచీ పనితో అలిసిపోయి ఉందేమో షర్లీ తన అలంకరణ అంతా తీసేసి నైటీ వేసుకుని కాస్త రిలాక్సవుతూ టి. వి. ముందు కూర్చుంది.

అంతలోనే సడన్‌గా తలుపు తీసుకుని ట్రేసీ. వెనకాల స్టీవ్ కూడా వచ్చారు ఏదో మర్చిపోయామంటూ.

"హలో ఐ కేమ్ టు సీ యు అగేన్" అంటున్న స్టీవ్ మాటలు మధ్యలోనే ఆగి పోయాయి, ట్రేసీ వేసిన లైట్ వెల్తురులో షర్లీని చూసేసరికి. అందమైన బంగారు రంగు ఉంగరాల జుట్టు స్థానంలో సగం నెరిసిన పల్చటిజుట్టు. నోటమాట రానంత ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవిచేసి నిల్చున్న స్టీవ్‌ను చూసి తను విగ్గు అప్పుడే తీసేసిన విషయం గుర్తొచ్చి సిగ్గుతో కందిపోయింది షర్లీ ముఖం.

తనా మధ్యాహ్నం వెళ్ళి కొనుక్కున్న విగ్గు గురించి ఇప్పటికీ ఆమె భర్తా.అల్లుడూ జోక్ చేస్తుంటారట.

తెలుగు జ్యోతి ఇస్తుంది మా కెంతో శాంతి, కాంతి, విక్రాంతి


We bring you 78 years of service.
Dedication and Experience...
...We bring you our image —

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

Services:
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC

# ఇంగ్లీష్ అల్లుడుగారు



—మాచర్ల హేమ

ఆ రోజు షర్లీ తన కూతురుకు పాప పుట్టింది, చూడడానికి రమ్మంటే వెళ్ళాము నేను, అప్పుడే క్రొత్తగా ఈ దేశం (ఇంగ్లండ్) చూడడానికి వచ్చిన మా మామయ్యగారూ.

మేము వెళ్ళే సరికి చాలామంది వాళ్ళ చుట్టాలు. స్నేహితులు సిటింగ్ రూమ్ నిండా ఉన్నారు. మమ్మల్ని సాదరంగా ఆహ్వానించి కూర్చోమని చెప్పి అక్కడి వాళ్ళందరినీ పేరు పేరునా ఒక్కొక్కరినీ పరిచయం చేసి. లోపలి రూమ్‌లోంచి గర్వంగా తన మనుమరాలిని తీసుకొచ్చి చూపించింది షర్లీ. తెల్లగా లావుగా. ఒక్క వెంట్రుకైనా లేని గుండుతో. ఎర్రని చిన్ని నోరుతో ముద్దుగా ఉన్న పాపను చేతుల్లోకి తీసుకుని పాపకోసం కొన్న చిన్న ప్రెజెంట్ పాప తల్లి కిస్తూ అడిగాను. పాప పేరేమిటని.

"హాలీ" చెప్పిందామె.

పాప పుట్టినప్పుడు తన కూతురుకెంత కష్టమయిందీ. అర్ధరాత్రి అయినా అంబులెన్స్ ఎంత త్వరగా వచ్చిందీ. హాస్పిటల్‌లో ఎంత సౌకర్యంగా వుందీ. డాక్టర్లెంత శ్రద్ధ తీసుకుందీ అంతా వర్ణించి చెప్పసాగింది షర్లీ. తర్వాత పాప పోలికలు. రంగు. పేరు గురించి చర్చించుకోసాగారంతా. ఆ చర్చ అలా సాగిసాగి ఇండియా వేపు మళ్ళింది. ఇండియాలో పేరు ఎప్పుడు పెడ్తారు బారసాల ఎంత

JOIN TFAS TEAM BY BE-COMING A LIFE MEM-BER!


## The Fastest Way For Your Savings To Grow...

### Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

### Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

### It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

### You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

NEW YORK: 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
LOS ANGELES: 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
CHICAGO: 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

ఘనంగా చేస్తారు వగైరా వగైరా అడిగి అడిగి తెల్సుకున్నారు వాళ్ళంతా. ఎవరో అడిగారు మా మామయ్యగారి ప్రయాణం గురించి. ఇక్కడికీ, ఇండియాకీ వున్న వాతావరణ భేదానికి ఎలా ఫీలవుతున్నారని. ఇక్కడి చలికి వేడి టీ, కాఫీ త్రాగా లన్పించినట్లే అక్కడి ఎండలకు చల్లటి మంచినీళ్ళు, కూల్ డ్రింక్స్ ఎన్ని త్రాగినా చాలవని చెప్పారు మామయ్యగారు ఇండియా ఎండలను వర్ణిస్తూ. అంతలోనే ఎవరో అన్నారు. "కమాన్ లెట్స్ హావ్ వన్ హాట్ టీ" అంటూ. "విల్ యు మేక్ వన్ టీ ప్లీజ్!" అడిగింది షర్లీ అప్పుడే లోపలి కొచ్చి తన ప్రక్కన కూర్చున్న ఓ యువకుడిని ఉద్దేశించి. అతడు పేరుపేరునా అందర్నీ కాఫీ కావాలా, టీ కావాలా, బ్లాక్ కాఫీనా, వైట్ కాఫీనా - అడుగుతూ ఎన్ని కప్పులు కాఫీనో, ఎన్ని కప్పులు టీనో లెక్కపెట్టుకుంటూ కిచెన్‌లోకి వెళ్ళాడు.

క్షణంలో అందరికీ కాఫీ, టీతో పాటు మినీ కేక్స్, బిస్కెట్స్ కూడా సర్వ్ చేశాడతడు. చివరగా అతడు తన టీ కూడా తెచ్చుకుని కూర్చున్నాడో లేదో హాలీ ఏడుపు మొదలెట్టింది. "ఐ థింక్ షి ఈజ్ హంగ్రీ" అంటూ లేవబోయింది షర్లీ కూతురు ట్రేసీ. అంతలోనే షర్లీ "హావ్ యువర్ టీ ట్రేసీ" అని. "ప్లీజ్! ఫీడ్ ద బేబీ మై డార్లింగ్ స్టీవ్" అంటూ ఇందాక టీ ఇచ్చిన యువకుడి కేసి చూసింది. పాలు కలిపి తెచ్చి పాపను ఒడిలోకి తీసుకుని పాలు పట్టబోతుండగా అంది ట్రేసీ పాపకు నాపీ మార్చాలని. అతడు పాపను పైకి తీసికెళ్ళి (పైకి అంటే ఎక్కడికో అనుకోకండి బెడ్‌రూమ్‌లు పైనుంటాయిక్కడ) నాపీ మార్చి మళ్ళీ క్రిందికొచ్చి పాలు పట్టి పాప నిద్రపోగానే క్యారీకాట్‌లో పడుకోబెట్టి, అప్పుడుగానీ తన చల్లారిన టీ త్రాగలేదతను తర్వాత అందరి కప్పులూ సాసర్లూ కలెక్ట్ చేసి ట్రే ట్రాలీలో కిచెన్‌లోకి తీసుకు వెళ్ళాడు.

మరో గంటసేపు ఇండియా విషయాలు, అక్కడి ఆచార వ్యవహారాలు, పెళ్ళిళ్ళు, సినిమాలు, మధ్యతరగతి మనిషి జీవితంలో అవి ఎలా ముడి వేసుకున్నవీ, ఇంకా ఎన్నెన్నో చలికాలపు ఉదయాలు, వేసవి కాలపు సాయంత్రాలు, మల్లెపూలు, మడి, పూజలు ఏవేవో మాట్లాడుతూ కూర్చున్నాము. నాకింకా కూర్చుని ఇండియా గురించి ఎంతో చెప్పాలని ఉంది. (వినేవాళ్ళుండాలే కానీ - ఇండియాలో ఎక్కువ మాట్లాడనని పేరు తెచ్చుకున్న నేను ఇక్కడ మాత్రం ఎదుటివారికి విసుగొచ్చేదాకా ఇండియా గురించి చెప్పగలను.) కానీ హ్యాలు మంచి పిల్లలొచ్చే టైమయింది కాబట్టి అందరిదగ్గరసెలవు తీసుకున్నాము. కానీ ఇందాక మాకు టీ ఇచ్చినతను మాత్రం కనపడలేదు. "ఎవరో పాపం కష్టపడి ఇంతమందికీ టీ చేసి ఇచ్చాడు. షర్లీ వాళ్ళబంధువులబ్బాయేమో మనం చెప్పకుండా వెళ్తే ఏం బాగుంటుంది" అన్నారు మామయ్యగారు. అదే విషయం షర్లీకి చెప్పి అతడికి మా థ్యాంక్స్ చెప్పమన్నాము. "ఇక్కడే వున్నాడు మీరే చెప్పండి" అంటూ కిచెన్‌లోకి తీసికెళ్ళింది మమ్మల్ని.

షర్లీ ఏప్రన్ కాబోలు కట్టుకుని పాత్రలు పింగాణీ కడిగి స్టెరిలైజింగ్ యూనిట్‌లో పెడుతున్న అతడు షర్లీ పిలిచిన "స్టీవ్ డార్లింగ్" అన్న పిలుపుకు వెనుదిరిగి చూశాడు. మేము వెళ్తున్నామని, అతడు చేసిన టీ చాలా బాగుందని, థ్యాంక్స్ అని చెప్పి సెలవు తీసుకున్నాము. "యు ఆర్ వెల్‌కమ్" అంటూ చిరునవ్వుతో "బై" చెప్పాడతను.

"హూ ఈజ్ హీ?" అడిగాను షర్లీని బైటి కొచ్చిన తర్వాత - షర్లీతో రెండేళ్ళ పరిచయమున్నా నేనెప్పుడూ చూడలేదతడిని. "యూ మీన్ స్టీవ్?" అంది షర్లీ. అవున్నాను. "డోంట్ యు నో! హి ఈజ్ మై సన్ ఇన్లా, ఐ థాట్ యు ఆల్‌రెడీ మెట్ హిమ్! దట్స్ వై ఐ డిడ్ నాట్ ఇంట్రడ్యూస్ యు" అంది షర్లీ నొచ్చుకుంటూ.

"యువర్ సన్ ఇన్లా!" ఒకేసారి ఆశ్చర్యంగా అన్నాము నేనూ, మా మామయ్యగారూ. మా మామయ్యగారైతే ఇంటికొచ్చినా ఆ ఆశ్చర్యంలోంచి తేరుకోలేదు. "పాపం అల్లుడితో ఎంతపని చేయించింది" అన్నారు నొచ్చుకుంటూ - బహుశా తెలుగు అల్లుడిని తల్చుకుని కాబోలు!

ఇండియాలో అల్లుడుగారు అత్తవారింటి కొస్తే కాలు క్రింద పెట్టనివ్వకుండా ఎన్ని రాచరికపు మర్యాదలు చేస్తారో గుర్తు చేసుకుంటూ "హౌ లక్కీ యు ఆర్ తెలుగు అల్లుడూ!" అనుకున్నాను ఇంగ్లీషల్లుడిమీద కాస్తంత జాలి పడుతూ. (వదాల్సిన అవసరం లేదనుకోండి).

ప్రతి ఏడాది మనం, ఆంధ్రజ్యోతి సంయుక్తంగా నిర్వహించే ఉగాది మినీ కథల పోటీకి బహుమతులకై మీ సహాయం కావాలి. మీ విరాళాన్ని మన కోశాధికారికి పంపించండి

— కే. శ.

దేవుడు కొడతాడు - ముగింపు

చెపుతూనే ఉంటుంది అయినా శ్రీకాంత్ అంతగా పట్టించుకోడు. చిరునవ్వు నవ్వేస్తాడు. గట్టిగా అడిగితే అది నీ కంటే ముందే నా జీవితంలోకి ప్రవేశించింది. అంచేత నీ కంటే సీనియర్ అంటాడు.

రమకు ఇందులో లాజిక్ ఏమిటో అర్థం కాక పోయినా ఈ విషయంలో భర్తతో వాదన పెట్టుకోదు. కాని పెద్ద వాడవుతున్న పిల్లవాడి మీద ఈ అలవాటు ప్రభావం ఉంటుందని ఆమె భయం.

భార్య ఇచ్చిన టిఫిన్ ప్లేట్ అందుకుంటూ "ఏమిటి హరీష్ ఈ మధ్య బాగా అల్లరి చేస్తున్నట్లున్నాడు. పైగా ఇరుగు, పొరుగు పిల్లలతో ఆటలు కూడా ఎక్కువయి నట్లున్నాయి" అన్నాడు.

"బోలె డాటలొచ్చాయి" అన్నాడు హరీష్.

"ఆటలయితే ఫరవాలేదు కాని ఈ మధ్య ఎక్కడ నేర్చుకున్నాడో ఏమిటో" అంటూ అర్థోక్తితో ఆపేసింది రమ.

విషయం అర్థం చేసుకున్న శ్రీకాంత్ "చిన్న పిల్లాడు కదా. మనం నెమ్మదిగా చెపితే సర్దుకుంటాడు. నాన్నా హరీష్ అటువంటి మాటలు మాట్లాడకూడదు తప్పు" అన్నాడు నవ్వుతూ కొడుకుని దగ్గరకు తీసుకుంటూ.

హరీష్ తనకేమీ పట్టనట్లు తండ్రి టిఫిన్‌లో భాగం పంచుకుంటున్నాడు. అయితే రమ మాత్రం "ఈ సారి నిన్నానంటే వాతలు పెడతాను" అంటూ అవతలికి వెళ్ళిపోయింది.

"మాసావా, అమ్మకు నీ మీద కోపం వచ్చింది. తప్పు అట్లా మాట్లాడొద్దు. దేముడు కొడతాడు" అన్నాడు.

అర్థమయినట్లుగా తల ఊపాడు హరీష్.

** ** **

"రమా రమా, ఏమిటి ఈ షర్టు నిండా మరక లున్నాయి" ఆఫీస్‌కు ఆలస్యమవుతోందని హడావుడి పడుతున్నాడేమో బుష్ షర్ట్ మరకలు అతని చికాకును ఎక్కువ చేసాయి.

"ఏదీ చూడ నివ్వండి. అయ్యో నిక్షేపం లాంటి కొత్త షర్టు. ఎక్కడ ఆరేసాడో ఏమిటో. ఉండండి ఈ సారి బట్టలుకొచ్చినప్పుడు నిలదీసి అడుగుతాను" అన్నది రమ నొచ్చుకుంటూ.

"ఈ మధ్య వాడికి కళ్ళు నెత్తి మీదకొచ్చాయి ... ... ..."

హరీష్ అక్కడే ఆడుకుంటున్నాడు. తండ్రి మాట వినటంతో తలెత్తి చూసి నవ్వాడు " తప్పు నాన్నా దేముడు కొడతాడు" అంటూ.

HINDU-AMERICAN TEMPLE AND CULTURAL CENTER, INC. C/O 62 YELLOWSTONE LANE EAST, HOWELL, NJ 07731, (201) 938-3039

is being established in New Jersey to provide the Hindu community with a permanent meeting place to worship, to meet friends and to bring educational and cultural awareness to the hcildren. Through regular poojas, philosophy discourses, bhajans, religious classes, Hindu youth camps and social gatherings we will all be party to establishing a place of worship where the Hindu way of life can be practiced and understood.

Several poojas are planned in the coming months. One was the Lakshmi Pooja celebrated on December 10, '88 at Marlboro high School Auditorium on December 10, 1988 in the presence of Swami Parvathi Mahamandaleswari, Hon'ble P.A. Nazareth and Mr. Norman Lakhani, followed by a cultural performance and Sloka recitation by the Children. All of you are cordially invited for the future programs. Your participation and contributions are invited. Please send the pledges to the above address. ....................

Live the good life.

**THE EQUITABLE**

Financial Services

The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IR New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE



**FOR SPECIALIZED & PERSONAL CARE**

**FROM NEWBORNS TO TEENS**

VIJAYA RADHAKRISHNA, M.D., F.A.A.P

(Over 15 Years of Experience)

**OFFICE HOURS BY APPOINTMENT**

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816

**(201) 390-7552**

1034 Stelton Road
Piscataway
NJ 08854

**(201) 981-1399**


**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM

19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________ LAST ______ FIRST ______

SPOUSE: MR/MRS DR/MS ______________________ LAST ______ FIRST ______

CHILDREN/ DATE OF BIRTH ____________ ____________

ADDRESS: ______________________ NO./STREET/APT.NO.

______________________ CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ____________ MEMBER'S ____________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS c/o RAMAKRISHNA CHALIKONDA, 1650 OHIO AVE NORTH BRUNSWICK, NJ 08902. (201) 937-6991

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society. The Mailing is done through THIRD CLASS MAIL and it normally takes between one and three weeks to reach the members. First Class Mail is expensive costing about $0.85 per issue. The Post Office will not redirect the third class mail unless specific instructions are given to the mail-person. When the issue is returned to us, TFAS will be charged about $0.60 for every such returned issue. **Therefore it imperative on the partof the members to send in their CHANGES IN THE ADDRESS AS SOON AS IT IS AVAILABLE. The printing and publication of the magazine has also become expensive and as such we request you to send in the membership fees right away. TELUGU JYOTHI IS THE ONLY TELUGU MAGAZINE PUBLISHED IN THE UNITED STATES AND DISTRIBUTED NATIONALLY TO ALL MEMBERS.**

Change in Address:

Name:______________________

Address:______________________

City, State, Zip:______________________

1. First run in 1906, France's Grand Prix is the oldest car race still run.
2. Worldwide, Mc Donald's sells about 145 BPS (burgers per second).
3. George Washington took oath of office twice -once in New York and once in Philadelphia.
4. Mrs Junko Tabei of Japan was the first woman to climb Mt Everest (1975).
5. Longest horse race ever run was 1200 miles in Portugal (Iberia country).
6. Irradium (Ir).
7. Minus $40^{o}$.
8. Milk ! (not beer).
9. Helen Mody won women's singles in Olympics in 1924.
10. 25 years.
11. Red Cross sells them. Originally sales of the stamps were solicited for victims of tuberculosis, now it covers 'anybody in need'.
12. Mina !
13. Chicago has more police than NY; and Tokyo has more police than New York and Chicago combined !
14. Tatum O'Neil won an Oscar at age 10, for her role in "Paper Moon".
15. "007" stage in Pinewood Studios of England.
16. Walter Schirra, now a TV spokesman.
17. Visa ! The nearest rival American Express has less than half of the number of Visa cardholders, worldwide.
18. 1964, after the assasination of President Kennedy.
19. Vampires live only on blood, nothing else, either animal or human.
20. Chimpanzee !

ANSWER TO LAST MONTH'S QUESTION OF THE MONTH

Q : Which is the world's widest road/street/avenue ?

A : Brasilias's (capital of Brazil) one and one half miles long "Monumental Axis" at 273 yds wide, almost all thro', is the world's widest street.

QUESTION OF THE MONTH

Q : In spring, all plants come to 'life'. Which is the first one to blossom ? ANSWERS NEXT MONTH


**MADRAS SARI CENTER INC.**

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ 14 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**